www.prajanaava.in

Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 58 | ఆదివారం | 4 అక్టోబర్, 2026

పసిడి పతకాల ధమాకా!

- హాకీ, క్రికెట్‌లో భారత్ అద్భుత విజయాలు
- అమన్, కుమ్‌కుమ్, ప్రణవికి వ్యక్తిగత స్వర్ణాలు

7

10 నుంచి బతుకమ్మ వేడుకలు

2

- 18వరకు అత్యంత వైభవంగా నిర్వహణ
- సీఎస్ సంజయ్ జాజు వెల్లడి
- వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

2

- ప్రయాణికుల సౌకర్యమే లక్ష్యం..
- మెట్రో–ఆర్టీసీ అనుసంధానానికి శ్రీకారం
- మెట్రో, ఆర్టీసీలో ప్రయాణించిన ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి పొన్నం

కరెంటుపై ఎల్‌నినో ఎఫెక్ట్!

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం.. రికార్డుస్థాయిలో వినియోగం

- విద్యుత్‌కు అనూహ్య డిమాండ్ • కొందామన్నా దొరకని పరిస్థితి
- విద్యుత్ శాఖ నిర్లక్ష్యమేనా.. వచ్చే రబీలో గడ్డు పరిస్థితి

సాధారణంగా వర్షాకాలంలో తెలంగాణ రోజువారీ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 12 వేల నుంచి 15 వేల మెగావాట్లలోపే నమోదవుతుంది. కానీ ఈ ఏడాది వానలు లేకపోవడంతో పంటల సాగు కోసం 20 లక్షల వ్యవసాయ బోర్లపై ఆధారపడటం, గృహావసరాలకు ఏసీల వాడకం విపరీతంగా పెరగడం, పరిశ్రమల అవసరాలు తోడై డిమాండ్ ఆకాశాన్నంటుతోంది. ఎత్తిపోతల పథకాల మోటార్ల వాడకమే నిరుడు రోజుకు 450 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం ఏకంగా 1,800 మెగావాట్లకు చేరింది. దీని ఫలితంగా సెప్టెంబరు 30న చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది సెప్టెంబరు 30న నమోదైన 10,520 మెగావాట్లతో పోలిస్తే ఇది ఏకంగా 89% అధికం. సాధారణంగా ఏటా 6 నుంచి 7 శాతం మేర వృద్ధిరేటు అంచనాతో సరఫరా ఏర్పాట్లు చేసుకుంటారు. అయితే రోజువారీ డిమాండ్ ఏకంగా 23% నుంచి 38% వరకు అనూహ్యంగా పెరగడంతో డిస్కంలు తలకిందులవుతున్నాయి. లోటును పూడ్చుకునేందుకు భారత ఇంధన ఎక్స్ఛేంజీ ద్వారా యూనిట్‌కు గరిష్ఠ ధర అయిన రూ. 10 చెల్లించేందుకు రాష్ట్ర డిస్కంలు సిద్ధపడినా సరిపడా విద్యుత్ లభించడం లేదు.

దేశవ్యాప్తంగా 180 థర్మల్ ప్లాంట్లలో ఉండాల్సిన 6.03 కోట్ల టన్నుల బొగ్గు నిల్వల్లో ప్రస్తుతం 31% మాత్రమే ఉంది. తెలంగాణ విషయానికొస్తే, రాష్ట్ర థర్మల్ ప్లాంట్లలో కనీన నిల్వలు 20.83 లక్షల టన్నులు ఉండాల్సి ఉండగా, కేవలం 5.57 లక్షల టన్నులు (27%) మాత్రమే అందుబాటులో ఉన్నాయి. సింగరేణి గనుల్లో జీ–11 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి సరిపడా లేకపోవడంతో కొత్తగూడెం (800 మెగావాట్లు), భద్రాద్రి (1,080 మెగావాట్లు), యాదాద్రి (3,200 మెగావాట్లు) ప్లాంట్లలో పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి సాధ్యం కావడం లేదు. వచ్చే నెలల్లో చలికాలం ప్రారంభమైతే ఏసీల వాడకం, ఖరీఫ్ సాగు తగ్గి డిమాండ్ కొంత తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, జనవరి నుంచి మొదలయ్యే రబీ సీజన్‌లో వ్యవసాయ బోర్ల వాడకం మళ్లీ గరిష్ఠ స్థాయికి చేరుతుంది. అప్పటికల్లా థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలను సమకూర్చుకోకపోతే ఫిబ్రవరి, మార్చి నెలల్లో తీవ్ర విద్యుత్ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

2

ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి

సిబ్బంది కొరత లేకుండా చూడాలి.. సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలి

- అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి • ప్రతివారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలి
- విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి • సౌకర్యల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం

ప్రజానావ, హైదరాబాద్: రాష్ట్రంలో విద్య, వైద్యానికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిస్థితులపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శనివారం సీఎంవో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆసుపత్రుల నిర్మాణం,పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆసుపత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను మొదలు పెట్టాలని, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. ఆసుపత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేసి, ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆసుపత్రులను సందర్శించాల్సిందేనని స్పష్టం చేశారు. సంబంధిత జిల్లాకు సంబంధించి జిల్లా స్థాయిలో ప్రతీ వారం వీటిపై సమీక్ష నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను చేపట్టాలని తెలిపారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026 ఏర్పాట్లపైనా సమావేశంలో అధికారులతో చర్చించారు. సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

2

- ఈవీఎంల పార్టీగా దుర్వినియోగం జరిగింది
- లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి
- మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు
- కేంద్రంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

కాంగ్రెస్ శకం ముగిసింది

- కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదు
- ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

ప్రజానావ, హైదరాబాద్: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నేతలకు మాజీ మంత్రి హరీశ్ రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ శకం ముగిసిందని అన్నారు. సాధారణంగా ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి వలసలు ఉంటాయని, కానీ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉన్నప్పటికీ అధికార కాంగ్రెస్ నుంచి నేతలు ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌లోకి రావడం అసాధారణమని వ్యాఖ్యానించారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్ల మరమ్మతులు కూడా చేపట్టలేదని, రోడ్లు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆయన విమర్శించారు. అభివృద్ధి పనుల వైఫల్యం కారణంగా ప్రజలు కాంగ్రెస్ నేతలను తరువాయి 2లో..

సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

2

- కస్టడీ వేధింపులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని కమిషనర్
- నవంబర్ 6న విచారణ వాయిదా వేసిన కోర్టు

యూపీలో కాంగ్రెస్‌కు 50 సీట్లు కూడా ఎక్కువే

2

- సమాజ్‌వాదీ ఎంపీ శివ్‌పాల్ సింగ్ పటేల్
- యూపీలో సీట్ల పంపకాలపై నెలకొన్న రగడ

22ఏ సమస్యల పరిష్కారంలో

మరో కీలక అడుగు

- నాలా రుసుము చెల్లింపుతో భూముల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం
- శరవేగంగా ముఖ్యమంత్రి హామీల అమలు, ఉత్తర్వులు జారీ
- 22ఎ సమస్యల పరిష్కారంపై నిరంతరం మానిటరింగ్ చేయాలి
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన

ప్రజానావ, హైదరాబాద్: కొన్ని దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సంక్లిష్టమైన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వ్యవసాయ భూములుగా ఉన్న పట్టా భూములు, అనంతరం నివాస వినియోగంలోకి వచ్చినప్పటికీ నాలా ప్రక్రియ పూర్తికాక రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ శనివారం నాడు మెమో జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు మెమో నెంబర్ 48062/ యూపీ/ఏ1/ 2026 ద్వారా జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నాలా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల రెవెన్యూ రికార్డుల్లో వ్యవసాయ భూమిగానే ఉండి, 22 ఎ, లో ఉన్న నివాస పట్టా భూముల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిం దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఆయా దర ఖాస్తులను రెవెన్యూ రికార్డులు, భూమి హక్కులు, క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నాలా రుసుము మరియు ఇతర ప్రభుత్వ రుసుములను వసూలు చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అవసర మైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తమ భూముల రిజి స్ట్రేషన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా పారదర్శకంగా, కాలపరిమితిలో ప్రక్రియ పూర్తిచేయాలని అర్హత ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, ప్రభుత్వానికి అమలు పురోగతిపై నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి తమ సొంత ప్లాట్లను విక్రయించుకోలేక, రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఈ నిర్ణయం వల్ల ఉపశమనం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. శనివారం నాడు రెవెన్యూ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 22ఎ సమస్యల పరిష్కారం కోసం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలయ్యే విధంగా నిరంతరం మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాకోణంలో ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని అమలు చేయాల్సిన కనీస బాధ్యత అధికారులపై ఉందని ఆ బాధ్యతను అధికారులు సరైన విధంగా నిర్వర్తిస్తే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న తరువాయి 2లో..

మున్ముందు ఆర్థిక సవాళ్లు తప్పదు

- అంతా బాగుందనుకుంటే ప్రమాదమే
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి
- ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు తప్పవు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

న్యూఢిల్లీ: ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ప్రపంచ దేశాల మధ్య విభేదాలు, వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు, సాంకేతిక మార్పులు, వాతావరణ మార్పులు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ముప్పుల విషయంలో ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోవిడ్ తర్వాత ప్రపంచం ఎన్నో ఆర్థిక, ఇతర సంక్షోభాలను ఎదుర్కొందని మల్హోత్రా తెలిపారు. అయినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వాటిని తట్టుకుని నిలబడిందన్నారు. భారత్‌లోనూ తరువాయి 2లో..

కరెంటుపై ఎల్‌నినో ఎఫెక్ట్!

ప్రజానావ, హైదరాబాద్: సాధారణంగా వర్షాకాలంలో తెలంగాణ రోజువారీ గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 12 వేల నుంచి 15 వేల మెగావాట్లలోపే నమోదవుతుంది. కానీ ఈ ఏడాది వానలు లేకపోవడంతో పంటల సాగు కోసం 20 లక్షల వ్యవసాయ బోర్లపై ఆధారపడటం, గృహావసరాలకు ఏసీల వాడకం విపరీతంగా పెరగడం, పరిశ్రమల అవసరాలు తోడై డిమాండ్ ఆకాశాన్నంటుతోంది. ఎత్తిపోతల పథకాల మోటార్ల వాడకమే నిరుడు రోజుకు 450 మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం ఏకంగా 1,800 మెగావాట్లకు చేరింది. దీని ఫలితంగా సెప్టెంబరు 30న చరిత్రలోనే తొలిసారిగా రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది సెప్టెంబరు 30న నమోదైన 10,520 మెగావాట్లతో పోలిస్తే ఇది ఏకంగా 89% అధికం. సాధారణంగా ఏటా 6 నుంచి 7 శాతం మేర వృద్ధిరేటు అంచనాతో సరఫరా ఏర్పాట్లు చేసుకుంటారు. అయితే రోజువారీ డిమాండ్ ఏకంగా 23% నుంచి 38% వరకు అనూహ్యంగా పెరగడంతో డిస్కంలు తలకిందులవుతున్నాయి. లోటును పూడ్చుకునేందుకు భారత ఇంధన ఎక్స్ఛేంజీ ద్వారా యూనిట్‌కు గరిష్ఠ ధర అయిన రూ. 10 చెల్లించేందుకు రాష్ట్ర డిస్కంలు సిద్ధపడినా సరిపడా విద్యుత్ లభించడం లేదు. ఉదాహరణకు అక్టోబరు 1న సాయంత్రం 4 గంటల సమయంలో 2,036 మెగావాట్ల విద్యుత్ కావాలని యూనిట్‌కు రూ. 10 చొప్పున కోరగా, కేవలం 328 మెగావాట్లు మాత్రమే లభించడం తీవ్ర కొరతకు అద్దం పడుతోంది. రాష్ట్రంలో సెప్టెంబరు 28న వినియోగించిన 8.8 కోట్ల యూనిట్లలో జెన్‌కో సొంత ప్లాంట్ల నుంచి సమకూరింది 9.5 కోట్ల యూనిట్లే. మిగతా విద్యుత్‌ను అధిక ధరలకు బయట మార్కెట్లోనే కొనుగోలు చేయాల్సి వచ్చింది. పగటివేళ సౌర విద్యుత్ ద్వారా 6 కోట్ల యూనిట్లు లభిస్తున్నప్పటికీ, సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు సౌరశక్తి లేకపోవడంతో రాత్రి వేళల్లో విద్యుత్ సమకూర్చుకోవడం పెను సవాలుగా మారింది. రిజర్వాయర్లలో నీరు లేక జలవిద్యుదుత్పత్తి దాదాపు నిలిచిపోవడం సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది.

విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత

మరోవైపు థర్మల్ విద్యుత్ కేంద్రాలు బొగ్గు కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. దేశవ్యాప్తంగా 180 థర్మల్ ప్లాంట్లలో ఉండాల్సిన 6.03 కోట్ల టన్నుల బొగ్గు నిల్వల్లో ప్రస్తుతం 31% మాత్రమే ఉంది. తెలంగాణ విషయానికొస్తే, రాష్ట్ర థర్మల్ ప్లాంట్లలో కనీస నిల్వలు 20.83 లక్షల టన్నులు ఉండాల్సి ఉండగా, కేవలం 5.57 లక్షల టన్నులు (27%) మాత్రమే అందుబాటులో ఉన్నాయి. సింగరేణి గనుల్లో జీ–11 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి సరిపడా లేకపోవడంతో కొత్తగూడెం (800 మెగావాట్లు), భద్రాద్రి (1,080 మెగావాట్లు), యాదాద్రి (3,200 మెగావాట్లు) ప్లాంట్లలో పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి సాధ్యం కావడం లేదు. వచ్చే నెలల్లో చలికాలం ప్రారంభమైతే ఏసీల వాడకం, ఖరీఫ్ సాగు తగ్గి డిమాండ్ కొంత తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, జనవరి నుంచి మొదలయ్యే రబీ సీజన్‌లో వ్యవసాయ బోర్ల వాడకం మళ్లీ గరిష్ఠ స్థాయికి చేరుతుంది. అప్పటికల్లా థర్మల్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలను సమకూర్చుకోకపోతే ఫిబ్రవరి, మార్చి నెలల్లో తీవ్ర విద్యుత్ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎల్‌నినో తీవ్రతపై ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ డిస్కంలు సరైన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తింది. రాత్రి సమయాల్లో సరఫరా నిరాటంకంగా సాగేందుకు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నిర్మాణంపై వేగంగా దృష్టి సారించాలి. రాబోయే రబీలో విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు రైతులు ఆరుతడి పంటలు వేసేలా వ్యవసాయ శాఖ చైతన్యపరచాలని, కోల్ ఇండియాతో నాణ్యమైన బొగ్గు సరఫరాకు దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అన్ని రాష్ట్రాల డిస్కంలు ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఈఎక్స్)లో యూనిట్‌కు రూ.10 చొప్పున చెల్లించి విద్యుత్‌ను కొనుగోలు చేయడం అనవాయితీ. అయితే ప్రస్తుతం అక్కడ కూడా కరెంట్ లభ్యం కావడం లేదు. ఈ నెల 1న సాయంత్రం 4 గంటల వేళలో తెలంగాణ డిస్కంలు యూనిట్‌కు రూ.10 చొప్పున 9,636 మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేస్తామని ఐఈఎక్స్‌ను కోరగా, కేవలం 428 మెగావాట్లు మాత్రమే దొరికింది.పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో రాష్ట్రంలో చేస్తున్న విద్యుత్ ఉత్పత్తి కీలక పాత్ర పోషిస్తుంది. కానీ అది ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఉదాహరణకు సెప్టెంబర్ 28న రాష్ట్రంలో 33 కోట్ల యూనిట్ల విద్యుత్?ను వినియోగించాం. ఇందులో జెన్‌కో సొంత ప్లాంట్ల నుంచి కేవలం 8.5 కోట్ల యూనిట్లు మాత్రమే వచ్చింది. మిగిలిన విద్యుత్ మొత్తం బయటి నుంచి సేకరించిందే. పగటిపూట సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా రాష్ట్రానికి 6 కోట్ల యూనిట్ల విద్యుత్ లభిస్తుంది. అయితే సాయంత్రం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు సౌర విద్యుత్ అందుబాటులో ఉండదు. దీంతో ఈ సమయంలో కరెంట్ సరఫరా చేయడానికి ఎక్స్ఛేంజ్ నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది. రికార్డు స్థాయిలో డిమాండ్ నెలకొంటున్నా మన డిస్కంలు ప్రస్తుతం సాధ్యమైనంత వరకు కరెంటును సరఫరా చేస్తున్నాయి. వచ్చే నెల నుంచి చలికాలం ప్రారంభమైతే ఏసీలతో పాటు పంటల సాగుకు కూడా విద్యుత్ వినియోగం తగ్గుతుందని అంచనా.

రైతులు అరుతడి పంటలు వేయాలి

అయితే రబీ పంటల సాగు కాలం ప్రారంభమయ్యే జనవరి నుంచి వ్యవసాయ బోర్లకు కరెంటు అవసరం కానుండటంతో మళ్లీ రికార్డు స్థాయిలో వినియోగం పెరుగుతుంది. దీన్ని పరిష్కరించాలంటే ఆరు తడి పంటలను పండించేలా రైతులను చైతన్యపరచాలి. అదే సమయంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరచేందుకు యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరాను పెంచాలి. లేదంటే విద్యుత్ కొరత ఏర్పడి ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిరంతర సరఫరాపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఆరు నెలల నుంచే వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. వర్షాలు లేక జలవిద్యుత్ ఉత్పత్తి ఉండదని, ఖరీఫ్ పంటల కోసం రైతులు వ్యవసాయ బోర్లపైనే ఎక్కువగా ఆధారపడతారనీ తెలిసిన విషయమే. అయినా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌పై కనీస అంచనాలు వేయకపోవడం, అదనపు విద్యుత్ కొనుగోలుకు ఒప్పందాలు చేయకపోవడం, బొగ్గు నిల్వలను పెంచుకోవడానికి చర్యలు తీసుకోకపోవడానికి విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమని సీనియర్ విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు.

ఇప్పటికైనా దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి ఒప్పందాలు చేసుకోవాలని, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నిర్మాణంపై కూడా దృష్టి పెట్టాలని విద్యుత్? రంగ నిపుణులు సూచిస్తున్నారు. విద్యుత్ డిమాండ్ అంచనాలు సరిగా లేవంటూ నిరుడు కేంద్ర విద్యుత్ మండలి అసంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక వృద్ధికి అనుగుణంగా విద్యుత్ వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతాయో కచ్చితంగా అంచనా వేయడానికి డిస్కంలు నిపుణులతో అధ్యయనాలు చేయించాలని తెలిపారు. డిమాండ్‌ను తీర్చడానికి సౌర విద్యుత్ అందుబాటులో లేని రాత్రి వేళల్లో నిరంతర సరఫరాకు డిమాండ్?ను తట్టుకునేందుకు వీలుగా బ్యాటరీ నిల్వ సామర్థ్యం, థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడం అత్యవసరమని చెబుతున్నారు.

దేశంలో జరిగినవన్నీ అక్రమ ఎన్నికలే

- ఈవీఎంల పార్తిగా దుర్వినియోగం జరిగింది
- లోక్‌సభ, అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలి
- మోదీ, అమిత్ షా అక్రమంగా పదవుల్లో ఉన్నారు
- కేంద్ర ప్రభుత్వంపై మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేస్తూ, తీవ్రమైన డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. దేశంలో జరిగిన ఎన్నికలన్నీ అక్రమమని ఆరోపిస్తూ, లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్ణాటకలోని కలబుర్గిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పాలన మొత్తం చట్టవిరుద్ధమైన ఎన్నికల పునాదిపైనే నడుస్తోందని ఆరోపించారు. ఈవీఎంల దుర్వినియోగం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో జరుగుతున్న అవకతవకల కారణంగానే ఈ డిమాండ్ చేస్తున్నట్లు ఖర్గే స్పష్టం చేశారు. "ఈ రోజు దేశం మొత్తం అక్రమ ఎన్నికల ద్వారానే నడుస్తోంది. మోదీ అక్రమ ప్రధాని, అమిత్ షా అక్రమ మంత్రి అని, దేశంలో ఎన్నికైన ముఖ్యమంత్రులందరూ అక్రమంగా ఆ పదవుల్లో ఉన్నట్లేనని అన్నారు. వాటన్నింటినీ రద్దు చేసి, కేవలం బ్యాలెట్ పత్రాలతోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీతో పాటు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చించినట్లు ఖర్గే తెలిపారు. ఈ అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించామని, అందులో భాగంగా అక్టోబర్ 6వ తేదీన ఢిల్లీలో విపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం కార్యాలయానికి నిరసన ర్యాలీ నిర్వహిస్తారని వివరించారు. ఓటర్ల జాబితా నుంచి కొన్ని వర్గాల ప్రజల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై యువతలో చైతన్యం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్ భవానీనగర్ పోలీస్ స్టేషన్లో కస్టడీ వేధింపులపై తగిన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆగస్టు 13న ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ ముహ్మద్ షానవాజ్ ఆలం హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి. మాధవీదేవి విచారణ చేపట్టారు.పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు విని పిస్తూ ఎలాంటి క్రిమినల్ కేసులు లేకపోయినా పిటిషనర్ను ఆగస్టు 6న పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేశారన్నారు. దీనిపై కమిషనర్ తో సహా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. దీనిపై విచారించిన కోర్టు సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి ఒకవేళ ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై చర్యలు తీసు కోవాలంటూ ఆగస్టు 13న కమిషనర్ ను ఆదేశించినా చర్యలు తీసుకో లేదన్నారు. అందువల్ల కమిషనరర్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసు కోవాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి ప్రతివాది అయిన పోలీసు కమిషనర్ వి.సి.సజ్జనారు నోటీసులు జారీ చేస్తూ విచారణను నవంబరు 6కు వాయిదా వేశారు.

22ఏ సమస్యల పరిష్కారంలో మరో కీలక అడుగు

(మొదటిపేజీ తరువాయి)

నిర్ణయాలను అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆదేశించారు. గత నెల 16వ తేదీన శాసనసభ వేదికగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22–ఎ సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలకు అనుగుణంగా సహచర మంత్రులతో చర్చించి 22ఎ తో ముడిపడి ఉన్న 10 నుంచి 12 సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. శాసనసభ లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22–ఎ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశాం. ఆ తర్వాత జి.ఓ 118 మరియు జి.ఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలను జారీ చేశాం. 22–ఎ జాబితాలో ఉన్నప్పటికీ జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ, డిటిసిపి, మున్సిపల్ అనుమతులు కలిగిన ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాం. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశాం. ఆ క్రమంలోనే తాజాగా నాలా ప్రక్రియ పూర్తికాని పట్టా భూముల సమస్యకు పరిష్కారం చూపుతూ మెమో జారీ చేశామని వెల్లడించారు.

కామన్ పాస్‌తో సులభ ప్రయాణం

ప్రజానావ, హైదరాబాద్: హైదరాబాద్ నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. మెట్రో రైలు, టీజీఎసఆర్టీసీ బస్సు సేవలను అనుసంధానం చేస్తూ ప్రవేశపెట్టిన ఆర్టీసీ—మెట్రో కామన్ పాస్ ద్వారా ప్రయాణికులకు ఒకే పాస్‌తో మరింత సులభంగా గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం కల్పించింది. ఈ సౌకర్యం అమలు తీరును స్వయంగా పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మెట్రో రైలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బేగంపేట మెట్రో స్టేషన్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేష్, నవీన్ యాదవ్, అధికారులు కామన్ పాస్‌తో మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పలువురు ప్రయాణికులతో నేరుగా మాట్లాడి కామన్ పాస్ వినియోగం ఎలా ఉంది? మెట్రో నుంచి బస్సుకు మారే సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ప్రయాణం సులభమైందా? వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కామన్ పాస్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు ప్రయాణికులు భట్టికి తెలిపారు. మెట్రోలో ప్రయాణించిన అనంతరం గమ్యస్థానానికి చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉండటం వల్ల సమయం ఆదా అవుతోందని చెప్పారు. ప్రత్యేకంగా మరో టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేకపోవడం సౌకర్యంగా ఉందన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత ఏ బస్సు ఎక్కాలి, ఏ మార్గంలో వెళ్లాలి అనే విషయంలో గతంలో ఎదురయ్యే అయోమయం కూడా తగ్గిందని ప్రయాణికులు వివరించారు. ప్రజా రవాణా వ్యవస్థలో మెట్రో—ఆర్టీసీ సేవలను అనుసంధానం చేయడం వల్ల రోజువారీ ప్రయాణికులకు ప్రయోజనం కలుగుతోందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి భట్టి విక్రమార్క సహచర మంత్రులతో కలిసి టీజీఎసఆర్టీసీ బస్సులో సెక్రటేరియట్ వరకు ప్రయాణించారు. బస్సులోనూ ప్రయాణికులతో ముచ్చటిస్తూ కామన్ పాస్ వినియోగం, ప్రయాణ సౌకర్యం, మెట్రో—బస్సు అనుసంధానంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆర్టీసీ—మెట్రో కామన్ పాస్ విధానం ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ బస్సులను సమన్వయంతో వినియోగించుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికులకు గమ్యస్థానానికి చేరుకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు, అయోమయం తగ్గుతాయని తెలిపారు. మెట్రోలో ప్రయాణిస్తున్న మహిళలు, ఇతర ప్రయాణికులతో మాట్లాడగా కామన్ పాస్ విధానం సౌకర్యవంతంగా ఉందని వారు చెప్పారని భట్టి పేర్కొన్నారు. మెట్రో నుంచి దిగిన తర్వాత తమ ఇల్లు, కార్యాలయం లేదా ఇతర గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సు సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రయాణం మరింత సులభతరం అవుతుందని అన్నారు. ప్రజా రవాణాలోని వివిధ మార్గాలను ఒకదానితో ఒకటి అనుసంధానం చేసి ప్రయాణికులకు 'సీమ్‌లెస' ప్రయాణ అనుభూతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి తెలిపారు. ప్రస్తుతం మెట్రో—ఆర్టీసీ సేవలను అనుసంధానం చేశామని, భవిష్యత్తులో ఆటోలు, ఊబర్ వంటి ఇతర రవాణా సేవలను కూడా అనుసంధానం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోందని చెప్పారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు భట్టి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా మార్చే లక్ష్యంతో ఆర్టీసీ—మెట్రో కామన్ పాస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఒకే పాస్‌తో ఆర్టీసీ, మెట్రో సేవలను వినియోగించుకునే అవకాశం ఉండటంతో ప్రయాణికులకు సమయం, శ్రమతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతుందని అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ప్రజా రవాణాను బలోపేతం చేయడం ముఖ్యమైన పరిష్కారమని పేర్కొన్నారు. ప్రజలను వ్యక్తిగత వాహనాల నుంచి ప్రజా రవాణా వైపు ఆకర్షించాలంటే ఆర్టీసీ, మెట్రో సేవలను సమన్వయంతో, సౌకర్యవంతంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ప్రయాణ భారాన్ని తగ్గించేందుకు డైలీ పాస్, మంత్లీ పాస్‌తో పాటు కామన్ పాస్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రయాణికుల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకుని కామన్ పాస్ సేవలను మరింత మెరుగుపరుస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలకు ఆర్థికంగా అందుబాటులో ఉండేలా మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హైదరాబాద్ భవిష్యత్తు అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల ప్రయాణ కష్టాలను తగ్గించడంలో ప్రజా రవాణా కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదారు (అర్బన్ ట్రాన్స్‌పోర్ట్—మెట్రో) ఎన్.వి.ఎస్.రెడ్డి, మెట్రో ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, మెట్రో అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి.అజిత్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10నుంచి బతుకమ్మ వేడుకలు

- 18వరకు వైభవంగా నిర్వహణ
- సీఎస్ సంజయ్ జాజు వెల్లడి
- వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణా సంస్కృతీ ప్రత్యేకత గాంచిన బతుకమ్మ పూల పండగను ఈనెల 10 వ తేదీనుండి 18 వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. ఈనెల 10 నుండి 18 వ తేదీ వరకు నిర్వహించే బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ ఈనెల 18 వ తేదీన సద్దుల బతుకమ్మ ను పురస్కరించుకొని ట్యాంక్ బండ్ పై వేలాది మంది మహిళలచే సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత వైభంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా వచ్చి ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే ప్రత్యేక వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను సిఎస్ ఆదేశించారు. సాయంత్రం 5 నుండి రాత్రి 10 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని సూచించారు. బతుకమ్మ జరిగే పది రోజుల పాటు రవీంద్ర భారతిలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున అక్కడ కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. రాష్ట్రం లోని అన్ని టూరిజం కేంద్రాలు, ప్రముఖ ప్రాంతాల్లోనూ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించాలన్నారు.

ప్రత్యేక లోగో రూపకల్పన

బతుకమ్మ ఉత్సవాలను ప్రతిబింబించేలా ఈసారి ప్రత్యేక లోగోను రూపొందిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ లో జరుగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను కూడా ఈ లోగోలో తెలియచేసే విధంగా రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక కార్యదర్శి వాణి ప్రసాద్, సీపీ హైదరాబాద్ వీసీ సజ్జనార్, పంచాయితీ రాజ్ కమిషనర్ దివ్య, జిహెచ్ ఎం సి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఆర్టీసీ ఎం.డి. నాగిరెడ్డి, సీపీ మల్కాజిగిరి బి.సుమతి, జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్), హైదరాబాద్ జోయెల్ డేవిస్, స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ ముకుంద రెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ షేక్ యాస్మీన్ బాషా, జలమండలి అశోక్ రెడ్డి, టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్, శిల్పారామం, సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఎ. నర్సింహారెడ్డి, ప్రత్యేక అధికారి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆయుధాల చోరీ కేసులో సంచలన విషయాలు

- మల్లేష్ ద్వారా వెలుగులోకి వచ్చిన నిజాలు

ప్రజానావ, హైదరాబాద్: సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్ ఆయుధాల చోరీ కేసులో మల్లేష్ ద్వారా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10రోజుల పోలీస్ కస్టడీలో కీలక సమాచారాన్ని సేకరించి అధికారులు నేరాంగీకార వాంగ్మూలాన్ని నమోదు చేశారు. 2009లో ఆర్మీ జవానుగా చేరినప్పటినుంచే ఆయుధాలు, మందు గుండు సామగ్రిపై మల్లేష్ శిక్షణ పొందాడు. మిలటరీ కంటోన్మెంట్లలోని ఆయుధాగారాలు బాధ్యతలు నిర్వహించడంతో ఆయుధాల గురించి పూర్తిగా అవగాహన ఉందని మల్లేష్ వివరించాడు. ఆయుధాల పట్ల అన్ని విషయాలను తెలుసుకుంటూ వాటి వాడకం పట్ల అప్పటినుంచే అవగాహన పెంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలోనే ఆయుధాలు చోరీ చేయాలని నిర్ణయించుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను అమ్మి డబ్బు సంపాదించుకోవాలని అనుకున్నాడు. చోరీ చేసిన ఆయుధాలను సంఘ విద్రోహశక్తులకు అమ్మేందుకు పథకం రచించాడు. ఆర్థిక ఇబ్బందులను తొలగించుకునే ప్రయత్నంలోనే ఆయుధాల చోరీకి పాల్పడినట్టు అంగీకరించాడు. 2026 జూలైలో మద్రాస్ రెజిమెంట్లో పలుమార్లు రెక్కీ నిర్వహించినట్టు మల్లేష్ నేరాన్ని అంగీకరించాడు. సహచరులు శేషు, వినోద్, ప్రవీణ్‌లు మల్లేష్‌కు సహ

పెండింగ్ రోడ్డు పనులకు కదలిక

- పద్మాలయ అంబేద్కర్‌నగర్‌లో జీహెచ్‌ఎంసీ అధికారుల పర్యటన
- త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ

ప్రజానావ, హైదరాబాద్: పద్మాలయ అంబేద్కర్‌నగర్ బస్తీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఏడు లైన్ల రోడ్డు, ప్రధాన రహదారి పనులకు ఎట్టకేలకు కదలిక వచ్చింది. రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభించడం తోపాటు బస్తీలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ బస్తీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు ఇటీవల ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానికుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకటేష్ బస్తీలో పర్యటించారు. స్థానికులతో కలిసి పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించిన వివరాలను పరిశీలించిన అనంతరం త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు. ఇదిలా ఉండగా బస్తీలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రెవెన్యూ శాఖ నుంచి ఎన్‌ఓసీ వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు. పెండింగ్ పనులపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడంతో బస్తీవాసుల్లో ఆశలు చిగురించాయి. రోడ్డు పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులు హామీ ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఏడు లైన్ల రోడ్డు, ప్రధాన రహదారి, కమ్యూనిటీ హాల్ పనులను వేగంగా చేపట్టి పూర్తి చేయాలని బస్తీవాసులు కోరుతున్నారు.

సర్‌లో తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

- అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి: ప్రకాశ్‌రాజ్

ప్రజానావ, హైదరాబాద్: ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లన్నింటినీ తిరిగి చేర్చాలని నటుడు, సామాజిక కార్యకర్త ప్రకాశ్‌రాజ్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఉద్దేశపూర్వకంగానే కొందరి ఓట్లను తొలగించేందుకు ఈ ప్రక్రియను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా 13 కోట్లకు పైగా పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి తొలగించబడినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే వీరందరూ అనర్హులని అర్థం కాదని, అర్హులైన ఓటర్లు పొరపాటున జాబితా నుంచి తప్పిపోయే అవకాశం ఉందని ఎన్నికల సంఘం పేర్కొంది. ముఖ్యంగా వలస కార్మికులు, దళితులు, ముస్లింల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ప్రకాశ్‌రాజ్ ఆరోపించారు. ఇప్పటికే ప్రతి ఏడాది ఓటర్ల జాబితాల సవరణ జరుగుతుండగా.. కొత్తగా ప్రత్యేక సమగ్ర సవరణ ఎందుకు చేపట్టాల్సి వచ్చిందని ప్రశ్నించారు. దేశంలో అక్రమ చొరబాటుదారులు ఉన్నట్లయితే ఇన్నాళ్లూ కేంద్ర హోంశాఖ ఏం చేసిందని నిలదీశారు. ఇంట్లో అందుబాటులో లేని వారి పేర్లను తొలగించడాన్ని ఆయన తప్పుబట్టారు. మరోవైపు ఎస్ఐఆర్ తర్వాత అర్హులైన ఓటర్లు జాబితాలో చోటు కోల్పోయే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎస్ఐఆర్ పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జాబితా నుంచి తప్పిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి తిరిగి చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించింది. ఇందులో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను పరిశీలించడంతోపాటు, కొత్తగా అర్హత పొందిన ఓటర్లను కూడా నమోదు చేయనున్నారు. ఈ ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం సూచించింది.

మహిళా అభ్యర్థిపై వ్యక్తిగత వ్యాఖ్యలా?

- సత్యభామపై స్టాలిన్ వ్యాఖ్యలపై సీఎం విజయ్ మండిపాటు
- ఎన్నికల ప్రచారంలో వ్యక్తిగత విమర్శలకు తావులేదని వ్యాఖ్య

చెన్నై: ధరాపురం ఉపఎన్నికల ప్రచారంలో టీవీకే అభ్యర్థి పి. సత్యభామపై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత సి. జోసెఫ్ విజయ్ తీవ్రంగా స్పందించారు. మహిళా అభ్యర్థి శారీరక రూపాన్ని ప్రస్తావిస్తూ స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు అవమానకరంగా, అనుచితంగా ఉన్నాయని విజయ్ ఖండించారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థుల రాజకీయ విధానాలు, పనితీరుపై విమర్శలు చేయాల్సింది పోయి వ్యక్తిగత అంశాలను ప్రస్తావించడం సరికాదని అన్నారు. ముఖ్యంగా ఒక మహిళా అభ్యర్థిపై శరీరాకృతిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయడం బాడీ షేమింగ్‌కు దారితీస్తుందని పేర్కొన్నారు. మహిళల పట్ల డీఎంకే నేతలు అసభ్యకర, అవమానకర భాషను ఉపయోగించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని విజయ్ తెలిపారు. స్టాలిన్ వ్యాఖ్యలు డీఎంకేలో పాతుకుపోయినట్లు తాను ఆరోపిస్తున్న అసభ్యకర రాజకీయ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయని విమర్శించారు. సత్యభామకు తాను అండగా నిలుస్తున్నానని స్పష్టం చేసిన విజయ్.. కేవలం ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా తమిళనాడులోని మహిళలకు ఒక కొడుకుగా, అన్నగా, తమ్ముడిగా ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. ధరాపురం ఉపఎన్నిక నేపథ్యంలో టీవీకే, డీఎంకే మధ్య ఇప్పటికే కొనసాగుతున్న రాజకీయ మాటల యుద్ధం ఈ వివాదంతో మరింత తీవ్రతరమైంది. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై టీవీకే ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. సత్యభామ రాజకీయ ప్రస్థానం లేదా అభ్యర్థిత్వానికి సంబంధం లేని విధంగా ఆమె శారీరక రూపాన్ని ప్రస్తావించారని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని టీవీకే ఆరోపించింది. కాగా, స్టాలిన్ వ్యాఖ్యలపై టీవీకే చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో రాజకీయంగా తీవ్ర దుమారం రేగుతోంది.

అక్రమ వలసదారులపై పోలీసుల నిఘా

- ఇళ్ల యజమానులు, హాస్టళ్లు, హోటళ్ల నిర్వాహకులకు పోలీసుల సూచనలు

ప్రజానావ, హైదరాబాద్: నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. వీసా గడువు ముగిసిన వారు, నకిలీ పత్రాలతో నివసిస్తున్న విదేశీయులను గుర్తించేందుకు ప్రత్యేక తనిఖీలు చేపడుతు న్నారు. ఇళ్లను అద్దెకు ఇచ్చే ముందు విదేశీయుల పాస్‌పోర్ట్, వీసా తదితర వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని పోలీసులు ఇళ్ల యజమానులకు సూచించారు. అలాగే హాస్టళ్లు, హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, సర్వీస్ అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు తమ వద్ద ఉంటున్న విదేశీయుల వివరాలను పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 3 నుంచి 31 వరకు నగరంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే అక్రమంగా నివసిస్తున్న 49 మంది విదేశీయులను గుర్తించి, ప్రత్యేక హోల్డింగ్ సెంటర్లకు తరలించినట్లు తెలిపారు. వీరిలో 12 మందిని ఇప్పటికే స్వదేశాలకు పంపించినట్లు పోలీసులు వెల్లడించారు. విదేశీయుల వివరాల పరిశీలన, అక్రమ నివాసుల గుర్తింపు కోసం స్పెషల్ బ్రాంచ్, విదేశీయుల ప్రాంతీయ నమోదు కార్యాలయం, స్థానిక పోలీసులు, సమాచార సాంకేతిక విభాగం సమన్వయంతో తనిఖీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నగరంలో విదేశీయులకు ఇళ్ల లేదా ఇతర వసతి కల్పించే యజమానులు, నిర్వాహకులు అద్దెదారుల పాస్‌పోర్ట్, వీసా తదితర పత్రాలను తప్పనిసరిగా పరిశీలించిన తర్వాతే వసతి కల్పించాలని పోలీసులు సూచించారు.

బతుకమ్మ వేడుకలకు సన్నాహాలు

- ఖైరతాబాద్‌లో ముందస్తు సమావేశం
- ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణపై చర్చ

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఖైరతాబాద్ నియోజకవర్గం ఫిలింనగర్ డివిజన్‌లో ముందస్తు సమావే శం నిర్వహించారు. స్వామి వివేకానందనగర్‌లోని స్థానిక అమ్మవారి ఆలయంలో ఫిలింనగర్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జి.రమ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖైరతాబాద్ నియోజ కవర్గ స్థాయిలో సాగర్ సొసైటీ గ్రౌండ్‌లో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లు, కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పారెడ్డి మాట్లాడుతూ బతు కమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే ప్రకృతి పండుగ అని, తెలంగాణ ఆడపడు చుల ఆత్మగౌరవానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. పూలతో అమ్మవారిని ఆరాధి స్తూ, ప్రకృతిని పూజిస్తూ భక్తిశ్రద్ధలతో నిర్వహించే బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది బతుకమ్మ సంబరాలను ప్రత్యేకంగా నిర్వహించనున్న నేపథ్యం లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు, పార్టీ నాయకులు, కార్య కర్తలు సమష్టిగా కృషి చేసి బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా, ఘనంగా నిర్వ హించాలని సూచించారు. కార్యక్రమంలో ఫిలింనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి దొంగరి రాజకళ, డివిజన్ బీజేపీ కార్యదర్శి బొట్టు కళ్యాణి, డివిజన్ మహిళా మోర్చా నాయకురాళ్లు దండగుల మారెమ్మ, లక్ష్మక్క, పారిజాతం, కృష్ణమ్మ, జయమ్మ, కుమారి, పద్మ, రంగమ్మ, పార్వతి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటస్వామి, ఫిలింనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు వల్లపు శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నవజాత శిశువులకు మాతృక్షీర బ్యాంకులు ప్రాణదాతలు

- నెలలు నిండక పుట్టిన, తక్కువ బరువు శిశువులకు ఎంతో కీలకం
- మాతా, శిశు ఆరోగ్యంపై సమష్టి కృషి అవసరం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

ప్రజానావ, హైదరాబాద్: నెలలు నిండకముందే పుట్టిన, తక్కువ బరువుతో జన్మించిన నవజాత శిశువులకు మాతృక్షీర బ్యాంకులు ప్రాణదాతలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, పరిశోధకులు, ఆసుపత్రులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రిలో సుషేణ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరో దక్షిణాసియా ల్యాక్టేషన్ మేనేజ్‌మెంట్, మిల్క్ బ్యాంకింగ్, తల్లిపాలపై అంతర్జాతీయ సదస్సు లాంబ్‌కాన్–2026కు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శిశువు జీవిత తొలిదశలో అందే పోషకాహారం శారీరక, మానసిక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి అభివృద్ధికి పునాది వేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా నవజాత శిశు చికిత్స విభాగాల్లో చికిత్స పొందుతున్న చిన్నారులకు సురక్షితమైన దాతృత్వ మానవ పాలు ఎంతో కీలకమని అన్నారు. మాతృక్షీర బ్యాంకుల నిర్వహణలో శాస్త్రీయ ప్రమాణాలు, నాణ్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వా లని సూచించారు. హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలో ప్రారంభమైన ధాత్రి మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలు దేశవ్యాప్తంగా 16 కేంద్రాలకు విస్తరించడం అభినందనీయమ న్నారు. గోరఖ్‌పూర్, నోయిడాల్లోనూ మాతృక్షీర బ్యాంకుల ఏర్పాటు అనేక మంది తల్లులు, నవజాత శిశువులకు ఆశాకిరణంగా నిలుస్తోందని పేర్కొన్నారు. యశోద ఆసుపత్రి మానవ పాల బ్యాంకు ఏర్పాటుకు ముందుకు రావడం ఇతర వైద్య సంస్థలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే మాతా, శిశు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. అవసరమైన నవజాత శిశువులకు మానవ పాలు దానం చేస్తున్న తల్లుల సేవలను ఆయన కొనియాడారు. వారి ఔదార్యం మానవత్వానికి, సామాజిక బాధ్యతకు నిదర్శన మని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే, డాక్టర్ సంతోష్ కుమార్ భారద్వాజ్ క్రాలేటి, వైద్యులు, ఆరోగ్య నిపుణులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

కీవ్ కీలక బ్రిడ్జ్‌లపై రష్యా వరుస దాడులు

- రెండో ప్రధాన వంతెనను లక్ష్యంగా చేసుకున్న రష్యా
- దెబ్బతిన్న రోడ్డు, ట్రాలీబస్ విద్యుత్ వైర్లు



కీవ్: ఉక్రెయిన్‌పై రష్యా దాడులను మరింత తీవ్రతరం చేసింది. రాజధాని కీవ్‌లోని కీలక మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుంటున్న రష్యా తాజాగా మరో ప్రధాన వంతెనపై దాడి చేసింది. కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కో వెల్లడించిన వివరాల ప్రకారం.. డ్నిప్రో నదిపై ఉన్న నార్తర్న్ బ్రిడ్జ్‌పై రష్యా దాడి చేసింది. ఈ దాడిలో వంతెనపై రహదారి దెబ్బతినడంతో పాటు ట్రాలీబస్సులకు విద్యుత్ సరఫరా చేసే పైభాగపు వైర్లు తెగిపోయాయి. దీంతో వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. అత్యవసర సేవల సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఇటీవలి కాలంలో రష్యా డ్రోన్లతో కీవ్‌పై వరుస దాడులు చేస్తుండగా.. తాజాగా కీలక రవాణా మార్గాలైన బ్రిడ్జ్‌లను లక్ష్యంగా చేసుకోవడం ఆందోళనకు దారితీసింది. నార్తర్న్ బ్రిడ్జ్‌కు ముందు సదరన్ బ్రిడ్జ్‌పై కూడా రష్యా డ్రోన్లతో పలుమార్లు దాడులు చేసింది. సదరన్ బ్రిడ్జ్‌పై దాడులతో రహదారి, వంతెన నిర్మాణంలోని భాగాలు దెబ్బతినడంతోపాటు మెట్రో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కీవ్‌లోని డ్నిప్రో నదిపై ఉన్న ఈ రెండు ప్రధాన వంతెనలు నగరంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాలను కలుపుతున్న కీలక రవాణా మార్గాలు కావడంతో దాడుల ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. వంతెనలపై రాకపోకలకు ఆంక్షలు విధించడంతో కీవ్‌లోని పలు ప్రధాన రహదారులపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. తాజా దాడులతో నగరంలోని రవాణా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడి ఏర్పడిందని మేయర్ క్లిచ్‌కో తెలిపారు. రష్యా కీలక మౌలిక వసతులు, రవాణా మార్గాలను వరుసగా లక్ష్యంగా చేసుకోవడం ద్వారా కీవ్‌లో సాధారణ జనజీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని ఉక్రెయిన్ అధికారులు పేర్కొన్నారు.

పర్యావరణహిత విధానాలకు ప్రాధాన్యం

- పరిశ్రమల అభివృద్ధితోపాటు సామాజిక బాధ్యతను విస్మరించొద్దు
- ఆధునిక సాంకేతికత, పునర్వినియోగంపై దృష్టి పెట్టాలి
- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

ప్రజానావ, హైదరాబాద్: కాగిత పరిశ్రమలో ఆధునిక సాంకేతికత, పునర్వినియోగం, పర్యావరణహిత విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. పరిశ్రమల అభివృద్ధితోపాటు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతను వ్యాపార వర్గాలు విస్మరించరాదని అన్నారు. నోవాటెల్ హెచ్‌ఐసీసీలో తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 65వ వార్షిక సర్వసభ్య సమావేశం, జాతీయ సదస్సుకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాగితం కేవలం వ్యాపార వస్తువు మాత్రమే కాదని, విద్య, విజ్ఞానం, సంస్కృతి, సమాచార వ్యాప్తికి కీలకమైన సాధనమని పేర్కొన్నారు. విద్య, అక్షరాస్యత, ప్రచురణ, ముద్రణ, ప్యాకేజింగ్ రంగాల్లో కాగిత పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటలీకరణ, ఆధునిక సాంకేతికత, సమర్థవంతమైన సరఫరా వ్యవస్థలను అందిపుచ్చుకోవాలని సూచించారు. పునర్వినియోగం, ఇంధన సామర్థ్యం, వనరుల పొదుపు, పర్యావరణహిత ఉత్పత్తి విధానాలను విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. యువతలోని సాంకేతిక నైపుణ్యాలు, నూతన ఆలోచనలు, ఔత్సాహికతను పరిశ్రమ అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలమైన అవకాశాలను కల్పిస్తోందని గవర్నర్ తెలిపారు. వ్యాపార సంస్థలు ఆర్థిక లక్ష్యాలతోపాటు విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, సామాజిక సేవకు కూడా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సమాజం లోని చివరి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కాగిత వ్యాపార వర్గాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన ఫెడరేషన్, తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ కృషిని అభినందించారు. సదస్సు నూతన ఆలోచనలు, వ్యాపార అవకాశాలు, పరస్పర సహకారానికి వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీసీ పీఎస్‌పీడీ డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజేశ్ పొన్నూరు, ఫెడరేషన్ అధ్యక్షుడు రాజేశ్ జైన్, తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అభిషేక్ విజయవర్గీయ, జేకే పేపర్ చైర్మన్, డైరెక్టర్ ఏఎస్ మెహతా, ఇండియా పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్ అగర్వాల్, ఎమామీ పేపర్ మిల్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్‌కే ఖేతాన్ తదితరులు పాల్గొన్నారు.

షిమ్లాకు పోటెత్తిన పర్యాటకులు

- ఒక్కరోజే 16 వేలకుపైగా వాహనాలు
- గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్న పర్యాటకులు

షిమ్లా: హిల్‌స్టేషన్‌గా, ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన షిమ్లాకు శనివారం వాహనాలు భారీగా పోటెత్తాయి. ఒక్కరోజే 16 వేలకుపైగా వాహనాలు నగరంలోకి ప్రవేశించినట్లు ట్రాఫిక్ అధికారులు వెల్లడించారు. దీంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సాధారణంగా 15 నుంచి 20 నిమిషాల్లో పూర్తయ్యే ప్రయాణానికి ప్రస్తుతం గంటకుపైగా సమయం పడుతోందని అధికారులు తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని షిమ్లాకు సాధారణంగానే పర్యాటకుల రాక అధికంగా ఉంటుంది. దీనికితోడు వారాంతం కావడంతో హిమాచల్‌ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలతోపాటు ఉత్తరాఖండ్, పరిసర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు వాహనాలతో తరలివచ్చారు. షిమ్లాతోపాటు కులు–మనాలి, నైనిటాల్, భీమ్‌తాల్, కైంచీధామ్ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు కూడా పర్యాటకుల తాకిడి పెరిగింది. రోహ్‌తక్ ప్రాంతంలో మంచు కురుస్తుండటం, లాహౌల్–స్పితి ప్రాంతంలో చల్లటి వాతావరణం నెలకొనడంతో హిమపర్వత ప్రాంతాల ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఇదిలా ఉండగా, మనాలి నుంచి సోలాంగ్ వ్యాలీ, హిడింబా దేవి ఆలయాన్ని కలిపే రహదారిపైనా వాహనాల రద్దీ భారీగా పెరిగింది. సాధారణ రోజుల్లో ఈ మార్గంలో సుమారు 10 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, శనివారం 16 వేలకుపైగా వాహనాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో సాధారణంగా పావుగంటలో పూర్తయ్యే ప్రయాణానికి ప్రస్తుతం గంట నుంచి రెండు గంటల వరకు సమయం పడుతోంది. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో అధికారులు అప్రమత్తమై పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వాహనాలు ఎలాంటి అవాంతరాలు లేకుండా కదిలేలా ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ రద్దీని క్రమబద్ధీకరించే చర్యలు చేపట్టారు.

నల్లగుట్టలో ఉచిత వైద్య శిబిరం

- పేదల ఆరోగ్యంపై స్వచ్ఛంద సంస్థల శ్రద్ధ అభినందనీయం: తలసాని

ప్రజానావ, హైదరాబాద్: పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రాంగోపాల్‌పేట డివిజన్‌లోని నల్లగుట్ట అభివృద్ధి సంఘం హాలులో అప్సా స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పేదలు అధికంగా నివసించే ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖరీదైనదిగా మారిందని, ఈ నేపథ్యంలో పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి వైద్యులు 150 మందికి ఉచితంగా రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సలహాలతో పాటు మందులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణగౌడ్, అత్తెలి మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆంజనేయులు, కోటేశ్వర్‌గౌడ్, సతీష్, గణేష్, జనార్దన్, రాజు, చంద్రప్రకాశ్, అరుణ్‌భట్, సత్యనారాయణ, అభిషేక్, విఠల్, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహా మూర్తి, వెంకట్, అప్సా సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ ఎం.బస్వరాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.రమేష్, జి.మంజుల, సిబ్బంది, నల్లగుట్ట అభివృద్ధి సంఘం ప్రతినిధులు గున్నాల నరేష్, యశ్వంత్‌రావు, సురేష్, రాజు, గంగరాజు, జనహిత క్యాంప్ కోఆర్డినేటర్ బి.నర్సింగ్‌రావు, కిమ్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ జె.విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్యులపై ధరల మోత!?

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైంది. ఈసారి భారత్?లోకి నైరుతి ఆగమనం ఆలస్యమైంది. భారత వాతావరణ శాఖ మే 26న నైరుతి రుతుపవనాలు రళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. జూన్ 1వ తేదీన కూడా ప్రవేశించలేదు. నాలుగు రోజులు ఆలస్యంగా రళలోకి ప్రవేశించాయి. కానీ ఆశించినంతంగా వర్షాలు కురవలేదు. ఈ లోటు వర్షపాతంతో నీటి ఎద్దడి ఎక్కవగా ఉండే ప్రమాదం ఉంది.

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైంది. ఈసారి భారత్?లోకి నైరుతి ఆగమనం ఆలస్యమైంది. భారత వాతావరణ శాఖ మే 26న నైరుతి రుతుపవనాలు రళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. జూన్ 1వ తేదీన కూడా ప్రవేశించలేదు. నాలుగు రోజులు ఆలస్యంగా రళలోకి ప్రవేశించాయి. కానీ ఆశించినంతంగా వర్షాలు కురవలేదు. ఈ లోటు వర్షపాతంతో నీటి ఎద్దడి ఎక్కవగా ఉండే ప్రమాదం ఉంది. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయం సజావుగా సాగక వ్యవసాయాధారిత సరుకులపై తీవ్ర ప్రభావం చెపే ప్రమాదం లేకపోలేదు. తద్వారా సామాన్యులపై ధరల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. ఆహార సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ మధ్య న్యూయార్క్ ఏషియా సొసైటీ వేదిక మీద భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రానున్న ఆహార సంక్షోభం గురించి చేసిన హెచ్చరికలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.. ఆయన చేసిన హెచ్చరిక కొత్తగా పుట్టుకు వచ్చింది కాదు. కొన్నాళ్లుగా దానిపై దేశంలో చర్చ నలుగుతూనే ఉన్నది. గోడదెబ్బ, చెంపదెబ్బ అన్నట్టుగా అంతర్జా తీయ సమస్యలు ఓ వైపు, పర్యావరణ క్షీణత మరోవైపు నుంచి తరుముతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇరాన్‌పై అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా చమురు, ఎరువుల సంక్షోభాన్ని తీవ్రత రం చేస్తున్నాయి. అమెరికా విధిస్తున్న పరిహార ఆంక్షలు దీనికి ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరా యాలు, ఇంధన ధరల అస్థిరత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తు న్నాయి. ఈ సంక్షోభం భారత్ మీద ఎంత ప్రభావం చూపుతున్నదో నిర్ణయించేది మన దేశీయ సంసిద్ధత, విధానాల పటిష్టత, రాజకీయ విజ్ఞత మాత్రమే. దిగుమతులపై అధికంగా ఆధారపడటం భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన బలహీనత. ఇంధనం, ఎరువులు, ముడిసరు కుల విషయంలో విదేశీ మార్కెట్లపై ఆధారపడటం వల్ల అంతర్జాతీ య ధరలు పెరిగితే దేశీయంగా ఆ భారం మోయక తప్పదు. మరోవైపు నబ్సిడీలు పెంచాల్సి రావడం సహజం, ఆర్థిక లోటు పెరుగుదల, పరిమిత ఆదాయ వనరులు ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సామర్థ్యానికి పరీక్షలుగా మారాయి. ఇక ఎల్ నినో ప్రభావం ఈ సవాళ్లకు మరొక అదనపు ముప్పును జోడిస్తున్నది. సాధారణంగా ఎల్ నినో వల్ల వర్షపాతం తగ్గిపోయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. దీనివల్ల పంటలు దెబ్బతిని ఆహార కొరత ఏర్పడుతుంది. మహారాష్ట్ర లో ఇప్పటి కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మన రాష్ట్రంలో ఈ ఏడాది మొత్తంగా చూస్తే వర్షపాతం సాధారణ స్థాయిలో ఉన్నట్టు చెప్తున్నప్ప టికీ, 18 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఇటీవలి వర్షపాతం గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆగస్టులోనే సుమారు 38 శాతం వరకు వర్షాభావం నమోదవడం, మొత్తం మాన్సూన్ దా సాధారణ స్థాయికి తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియ జేస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఏర్పడిన వర్షాభా వంలో భాగమే ఇది. దేశం మొత్తం గత దశాబ్దంలోనే కనిష్ఠ వర్ష పాతం నమోదవడం ఈ సమస్యకు స్పష్టమైన సూచన. నాగార్జున సాగర్ వంటి కీలక జలాశయాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండలేదు. ప్రవాహాలు అస్థిరంగా ఉండటం వల్ల భవిష్యత్ నీటి లభ్యతపై స్పష్టత లేదు. ముఖ్యంగా సెప్టెంబర్‌అక్టోబర్‌లో వచ్చే ప్రవాహాలపై ఆధారపడే పరిస్థితి గతంలో ఉన్నా, ఇప్పుడు వర్షాల అస్థిరత కారణంగా ఆ నమ్మకం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉన్నది. దక్షిణ భారత రాష్ట్రాల రిజర్వాయర్లు వలం సుమారు 50 శాతం సామర్థ్యంతోనే ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అందుబాటులో ఉన్న ప్రాజెక్టులను పడావుపెట్టి, పెండింగ్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల సాగునీరు తగిన స్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. భూగర్భ నీటిమట్టాలు భారీగా పడిపోతున్నాయి. మరోవైపు పంట పెట్టుబడుల సమస్య వేధిస్తున్నది. ఇవన్నీ వెరసి సాగును సంకటంలో పడేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో ఆహార కొరత లేకపోయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదల సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఈసరి రూ.70 దాటిన బియ్యం ధరలు సెంచరీ కొడతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉల్లిగడ్డల ధరలు డా కిలో రూ.60 దాటిపోయాయి. ఇక రగాయలు, ఇతర నరుకుల ధరలు సామాన్యులకు మోయరాని భారంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని విదేశాంగమంత్రి చేసిన హెచ్చరిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. ధరల సమస్య స్థానంలో తీవ్రమైన ఆహార కొరత ఎదురుకాకుండా చూడటం ంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుసవాల్‌గా ఉంటుంది. తక్షణం వ్యవసాయ రంగ సమస్యలపై అవి సమస్వయంతో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఏది ఏమైనా ఈసారి ఎల్‌నినో సష్టించిన ఈ పెను విపత్తును ముందుగా గ్రహించి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ గండం నుండి గట్టె పరిస్థితులు లేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రస్తుతం దేశంలో ఆహార కొరత లేకపోయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగు దల సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఈసరి రూ.70 దాటిన బియ్యం ధరలు సెంచరీ కొడతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉల్లిగడ్డల ధరలు డా కిలో రూ.60 దాటిపోయాయి. ఇక రగాయలు, ఇతర నరుకుల ధరలు సామాన్యులకు మోయరాని భారంగా పరిణమిస్తున్నాయి.

ర్యాంకుల మాయలో ఇంటర్ విద్యార్థులు

- **అకాడమీల్లోనే ఇంటర్ బోధన**
- **మరో కళాశాల నుంచి పరీక్షలకు హాజరు?**
- **లక్షల్లో ఫీజుల వసూలు**
- **పట్టించుకోని అధికారులు**
- **ఖమ్మంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఐఐటీ, మెడికల్ అకాడమీలు**

ప్రజానావ, ఖమ్మం: ర్యాంకుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కొన్ని ఐఐటీ, మెడికల్ అకాడమీల నిర్వహణపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒకచోట తరగతులు నిర్వహిస్తూ, మరోచోట ఉన్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల ద్వారా ఇంటర్ పరీక్షలకు హాజరయ్యేలా చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్ బోర్డు నిబంధనల ప్రకారం విద్యార్థి ఏ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందితే అక్కడే తరగతులకు హాజరవుతూ అకడమిక్ కార్యకలాపాలు కొనసాగించాలి. అయితే ఇందుకు విరుద్ధంగా కొన్ని జూనియర్ కళాశాలలు, అకాడమీలు వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రభుత్వ అనుమతులు పొందిన జూనియర్ కళాశాలల్లోనే చదువుకోవాల్సి ఉండగా.. ఖమ్మం జిల్లాలోని కొన్ని కళాశాలల్లో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. కొన్ని కళాశాలల్లో కొంతమంది విద్యార్థులు మాత్రమే రెగ్యులర్‌గా కనిపిస్తుండగా.. మరికొందరు విద్యార్థులు అక్కడ తరగతులకు హాజరుకాకుండా ఇతర అకాడమీల్లో చదువుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఐఐటీ, జేఈఈ, మెడికల్ అకాడమీల పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ నీట్ వంటి వైద్య ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నామని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ.. వాస్తవానికి ఇంటర్మీడియట్ విద్యను కూడా అక్కడే బోధిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తయిన తర్వాత విద్యార్థులు లాంగ్‌టర్మ్ అకాడమీల్లో శిక్షణ పొందే అవకాశం ఉన్నప్పటికీ.. రెగ్యులర్ ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సైతం అకాడమీల్లోనే ఉండటంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మెడికల్ అకాడమీల్లో ఇంటర్ విద్యను ఎందుకు బోధిస్తున్నారనే అంశంపై ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కనీసం ప్రశ్నించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. \

తనిఖీలు లేవు.. చర్యలు లేవు

ప్రైవేట్ జూనియర్ కళాశాలల నిర్వహణను నిబంధన ల ప్రకారం పర్యవేక్షించాల్సిన అధికారులు మెడికల్ అకాడమీల వ్యవహారంపై దృష్టి సారించకపోవడంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. విద్యార్థి తాను అడ్మిషన్ పొందిన కళాశాలలో కాకుండా నిబంధనలకు విరుద్ధంగా మరో అకాడమీలో ఉంటే సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకునేలా జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి సిఫారసు చేయవచ్చని విద్యావేత్తలు చెబుతున్నారు. అయితే ఇప్పటివరకు జిల్లాలో ఈ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలున్నాయి. మెడికల్ అకాడమీల్లో చదువుతున్న విద్యార్థులు వాస్తవంగా ఏ కళాశాలలో అడ్మిషన్ పొందారనే విషయం తనిఖీలు నిర్వహిస్తే స్పష్టమవుతుందని విద్యావేత్తలు పేర్కొంటు న్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో పారదర్శకత లేకపోతే చివరికి నష్టపోయేది విద్యార్థులేనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులను తప్పుదారి పట్టించే విధానాలకు అడ్డుకట్ట వేసి, సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

పుట్టగొడుగుల్లా అకాడమీలు

ఖమ్మం జిల్లా కేంద్రంలో గత రెండేళ్లుగా ఐఐటీ, జేఈఈ, మెడికల్ అకాడమీలు భారీగా పెరిగాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. రోటరీనగర్, మమత రోడ్డు, బల్లేపల్లి తదితర ప్రాంతాల్లో పదుల సంఖ్యలో అకాడమీలు వెలిశాయని చెబుతున్నాయి. చిన్నచిన్న భవనాల నుంచి లక్ష చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న భారీ భవనాల వరకు అకాడమీల నిర్వహణ సాగుతోందని పేర్కొంటున్నాయి. వీటి వ్యవహారంపై విద్యార్థి సంఘాలు పలుమార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ.. కఠిన చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం కనీసం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

నిబంధనలు పాటించాల్సిందే

విద్యాసంస్థలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఐఐటీ, మెడికల్ అకాడమీల్లో ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంటున్నారు. ఇంటర్ విద్యార్థులు తప్పనిసరిగా తాము అడ్మిషన్ పొందిన జూనియర్ కళాశాలల్లోనే తరగతులకు హాజరు కావాలని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే అకాడమీల్లో విద్యార్థులను చేర్పించి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అకాడమీలకు ఇంటర్ బోర్డు నుంచి ఇంటర్మీడియట్ విద్య బోధించేందుకు ఎలాంటి అనుమతులు లేవని స్పష్టం చేస్తున్నారు.

8 గంటల కరెంటేదీ.. రోడ్డెక్కిన రైతులు

రెండు గంటలపాటు స్తంభించిన ట్రాఫిక్

ప్రజానావ, మెదక్: వ్యవసాయానికి కనీసం ఎనిమిది గంటల విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపిస్తూ మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో రైతులు రాస్తారోకో చేపట్టారు. రామాయంపేట–ఎల్కతుర్తి జాతీయ రహదారిపై విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి ఎనిమిది గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ.. ఎప్పుడు విద్యుత్ నిలిచిపోతుందో, ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా అందించాలని పలుమార్లు అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. విద్యుత్ సరఫరాను సక్రమంగా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న ఎస్సై బాలరాజు ఘటనాస్థలికి చేరుకుని రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి రాకపోకలను పునరుద్ధరించారు.

భార్య పిలిచి.. కుటుంబ సభ్యులతో కలిసి హతమార్చింది

- **కుటుంబ తగాదాలతో పథకం ప్రకారం ఇంటికి రప్పించి దాడి**
- **కారం చల్లి, కర్రలు, బీరు సీసాలు, సిమెంట్ ఇటుకలతో దారుణం**
- **ఐదుగురి ప్రమేయం.. నలుగురు పట్టుబాటు, మరొకరి కోసం గాలింపు**

ప్రజానావ, నల్లగొండ: నల్లగొండ పట్టణంలో కుటుంబ తగాదాల నేపథ్యంలో ఓ వ్యక్తిని భార్య పథకం ప్రకారం ఇంటికి పిలిపించి కుటుంబ సభ్యులతో కలిసి దారుణంగా హత్య చేసిన ఘటన గురువారం రాత్రి చైతన్యపురి కాలనీలో చోటుచేసుకుంది. భార్యతో కలిసి 13 ఏళ్లుగా జీవిస్తున్న బంటు వెంకటేశ్వర్లు (32)ను కంట్లో కారం చల్లి, కర్రలు, బీరు సీసాలు, సిమెంట్ ఇటుకలతో దాడి చేసి హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు డీఎంహెచ్‌వో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేసేవాడు. ఈ క్రమంలో మిర్యాలగూడ రోడ్డులో నివసించే రేష్మాతో అతడికి పరిచయం ఏర్పడింది. అప్పటికే రేష్మాకు వివాహమై పిల్లలు ఉండగా.. వారి పరిచయం వివాహేతర సంబంధంగా మారి అనంతరం ఇద్దరూ వివాహం చేసుకున్నారు. రేష్మా తన మొదటి భర్తకు విడాకులు తీసుకున్న తర్వాత వెంకటేశ్వర్లుతో కలిసి జీవిస్తోంది. వీరికి ఒక బిడ్డ కూడా ఉన్నాడు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లు డీఎంహెచ్‌వో కార్యాలయంలో చేస్తున్న అటెండర్ ఉద్యోగాన్ని కోల్పోయాడు. కొంతకాలంగా దంపతుల మధ్య కుటుంబ కలహాలు కొనసాగుతుండటంతో రేష్మా పుట్టింట్లో ఉంటోంది. భర్తను ఎలాగైనా వదిలించుకోవాలని భావించిన ఆమె పథకం ప్రకారం గురువారం రాత్రి వెంకటేశ్వర్లును ఇంటికి పిలిపించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అతడు ఇంటికి చేరుకున్న అనంతరం రేష్మా, ఆమె సోదరులు యూసుఫ్, సమీర్, అయూసుఫ్ కలిసి అతడిపై కర్రలతో దాడి చేశారు. దాడిలో కర్ర విరిగిపోవడంతో వారి నుంచి తప్పించుకున్న వెంకటేశ్వర్లు గేటు వైపు వెళ్లాడు. అదే సమయంలో సమీర్ బీరు సీసాతో అతడి తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయమైంది. అయినప్పటికీ వెంకటేశ్వర్లు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా.. నిందితులంతా కలిసి అతడి టీషర్ట్‌ను చింపి రోడ్డుపక్కన ఉన్న సిమెంట్ ఇటుకలతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. దీంతో నిందితులు ఇంటికి తాళం వేసి అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటికే తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, సీఐ ఎం.రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఘటనాస్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీమ్‌ను రప్పించి వేలిముద్రలు, ఇతర కీలక ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి మేనమామ ధర్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వెంకటేశ్వర్లు హత్యలో ఐదుగురు నిందితులు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టగా నలుగురు నిందితులు పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

అమెరికాలో తెలుగు యువతి మృతి

- **ఉన్నత చదువుల కోసం వెళ్లి క్యాన్సర్‌తో పోరాడి కన్నుమూత**
- **బాల్టిమోర్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి**



ప్రజానావ, నల్లగొండ: ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నల్లగొండ జిల్లాకు చెందిన తెలుగు యువతి తీవ్ర అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతిచెందింది. క్యాన్సర్ మహమ్మారితో పోరాడిన ఆమె చివరకు కన్నుమూయడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన మాన్వితా రెడ్డి (26) పీఏసీఎస్ నల్కునూరు మాజీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల లక్ష్మీ రెడ్డి, పద్మ దంపతుల చిన్న కుమార్తె. హైదరాబాద్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మాన్వితా రెడ్డి ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లింది. అక్కడ స్నేహితులతో కలిసి ఉంటూ ఎంఎస్ పూర్తి చేసింది. ఈ క్రమంలో ఆమె అనారోగ్యానికి గురైంది. సెప్టెంబర్ 4న అకస్మాత్తుగా తీవ్ర గొంతు నొప్పి రావడంతో ఆరోగ్యం విషమించగా స్నేహితులు బాల్టిమోర్‌లోని దవాఖానకు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు నాలుగో దశ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారించారు. సెప్టెంబర్ 13న చికిత్స కోసం దవాఖానలో ఇన్‌పే షెంట్‌గా చేర్చారు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్న మాన్వితా రెడ్డి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో అక్టోబర్ 1న మృతిచెందింది. ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి భవిష్యత్తు కోసం ఎదురు చూస్తున్న కుమార్తె అకస్మాత్తుగా మృతిచెందడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మాన్వితా రెడ్డి మృతదేహాన్ని భారత్‌కు తరలించేం దుకు అమెరికా తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నట్లు బంధువులు తెలిపారు.

భార్యను రోకలిబండతో కొట్టి హత్య

- **భర్త గోపీ దాడిలో జమ్ములమ్మ మృతి**
- **భార్యాభర్తల మధ్య వివాదమే కారణమా?**
- **ఇతర కోణాల్లోనూ పోలీసుల దర్యాప్తు**

ప్రజానావ, గద్వాల: జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఓబులోనిపల్లి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జమ్ములమ్మ అనే మహిళను ఆమె భర్త గోపీ రోకలిబండతో కొట్టి హత్య చేసినట్లు సమాచారం. మహిళ మృతిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. అనంతరం హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. భార్యాభర్తల మధ్య జరిగిన వివాదమే హత్యకు కారణమా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ఘటనకు దారితీసిన పరిస్థితులు, జమ్ములమ్మ మృతికి గల పూర్తి కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

వనపర్తికి నేను.. తెలంగాణకు రేవంతన్న గుంపు మేస్త్రీ

- **సీఎం రేవంత్ వ్యాఖ్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ప్రజానావ, వనపర్తి: కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలంతా ఒక గుంపు అని, ఆ గుంపు మొత్తానికి తానే మేస్త్రీనంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వనపర్తిలోని ఓ వార్డులో పల్లె దవాఖాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని 'గుంపు మేస్త్రీ' అంటారని, అలా అనడంలో తప్పేమీ లేదని పేర్కొన్నారు. ''మన ముఖ్యమంత్రిని పట్టుకుని గుంపు మేస్త్రీ అంటారు. గుంపు మేస్త్రీ మంచిదే.. కరెక్టే. అదేం తప్పు కాదు కదా. వనపర్తికి నేను గుంపు మేస్త్రీ.. తెలంగాణ రాష్ట్రానికి రేవంతన్న గుంపు మేస్త్రీ'' అంటూ మేఘారెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు కొనసాగింపుగా ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

డెంగీపై అప్రమత్తత అవసరం

ప్రజానావ, నల్లగొండ: ఇటీవల కురిసిన వర్షాలు, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు డెంగీపై అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. వర్షపు నీరు నిలిచే ప్రాంతాల తోపాటు ఇళ్ల పరిసరాల్లోని కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని చెబుతున్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుం డా వైద్యులను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. డెంగీ సోకినప్పుడు అధిక జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, వికారం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వ్యాధి తీవ్రత పెరిగితే చర్మంపై దద్దుర్లు రావచ్చని పేర్కొన్నారు. జ్వరం తగ్గిన తర్వాత కూడా తీవ్రమైన కడుపునొప్పి, వదేపదే వాంతులు, అధిక నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

అర్హత లేకున్నా వైద్యం.. క్లినిక్‌లపై టీజీఎంసీ కొరడా

- **అల్లోపతి మందులు, ఇంజెక్షన్ల వినియోగం**
- **అనుమతులు లేకుండా ల్యాబ్ పరీక్షలు**

ప్రజానావ, కల్వకుర్తి: అర్హత, రిజిస్ట్రేషన్ లేకుండా ఆధునిక వైద్యం అందిస్తున్న క్లినిక్‌లు, నర్సింగ్ హోంలు, ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) టాస్క్‌ఫోర్స్ అధికారులు కొరడా ఝళిపించారు. కల్వకుర్తి, ఆమనగల్లు మండలాల్లోని పలు వైద్య కేంద్రాలపై టీజీఎంసీ టాస్క్‌ఫోర్స్ అధికారులు డా. శ్రీనివాస్, ఇమ్రాన్ అలీ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేయడం, మందులు, ఇంజెక్షన్లు సూచించడంతోపాటు వాటిని క్లినిక్‌లలో నిల్వ ఉంచడం, వైద్యుల అనుమతి లేకుండా ల్యాబ్ పరీక్షలు నిర్వహించి నివేదికలు జారీ చేయడం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించకపోవడం వంటి ఉల్లంఘనలను గుర్తించారు. ఆధునిక వైద్యం చేయడానికి అవసరమైన అర్హత, రిజిస్ట్రేషన్ లేకుండానే అల్లోపతి మందులకు ప్రిస్క్రిప్షన్లు ఇస్తున్నట్లు పలు కేసులను గుర్తించినట్లు టీజీఎంసీ టాస్క్‌ఫోర్స్ ప్రతినిధి డా. శ్రీనివాస్ తెలిపారు. కల్వకుర్తి, ఆమనగల్లు మండలాల పరిధిలోని స్వామి హోమియో కేర్ క్లినిక్, శ్రీలక్ష్మి క్లినిక్, లైఫ్ కేర్ పాలీ క్లినిక్, ప్రణతి క్లినిక్, శ్రీవిజయ క్లినిక్, జేజే హెల్త్‌క్లినిక్, స్వప్నక్లినిక్, సాయి తిరుమల డయాగ్నోస్టిక్ సెంటర్, సౌజన్య నర్సింగ్ హోం, మదర్ థెరిసా ఫస్ట్ ఎయిడ్ సెంటర్, మహాలక్ష్మి ఆసుపత్రి, శ్రీరామ్ క్లినిక్ తదితర కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లు పేర్కొన్నార

కులవివక్షకు చెక్ పెట్టేందుకు రోహిత్ వేముల చట్టం

- ఉన్నత విద్యలో అణగారిన వర్గాల విద్యార్థులపై వివక్షతో డ్రాప్‌అవుట్లు, ఆత్మహత్యలు
- ఐక్య పోరాటానికి విద్యార్థి, మేధావుల పిలుపు

ప్రజానావ, వరంగల్: యూనివర్సిటీలు, కళాశాలల్లో అణగారిన కులాల నుంచి వచ్చిన విద్యార్థులపై కొనసాగుతున్న కులవివక్ష కారణంగా డ్రాప్‌అవుట్లు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, దీనికి అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణలో రోహిత్ వేముల చట్టం తీసుకురావడానికి ఐక్యంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలోని జాఫర్ నిజాం హాల్‌లో అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేయూ కన్వీనర్ దండు నవకిరణ్ అధ్యక్షతన 'రోహిత్ వేముల యాక్ట్'పై వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, మేధావులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్, విద్యా పరిరక్షణ కమిటీ కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రెండువేల సంవత్సరాలకు పైగా విద్యకు దూరంగా ఉంచబడిన అణగారిన వర్గాలు యూనివర్సిటీ, కళాశాల విద్యలోకి ప్రవేశించడమే ఒక మహత్తర పోరాటమని అన్నారు. అలాంటి విద్యార్థులను అక్కున చేర్చుకుని విద్యాబోధన చేయాల్సింది పోయి 'మీకు చదువు రాదు', 'మీరు పాస్ కాలేరు' అంటూ ఆత్మన్యూనతకు గురిచేయడం, స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను తగ్గించడం లేదా ఆలస్యం చేయడం, రీయింబర్స్‌మెంట్ ఉన్నప్పటికీ విద్యార్థుల నుంచి బలవంతంగా ఫీజులు వసూలు చేయడం వంటి కొత్త రూపాల్లో కులవివక్ష కొనసాగుతోందని వివరించారు. అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దొంత ప్రశాంత్ మాట్లాడుతూ అణగారిన కులాల నుంచి వచ్చిన లక్షలాది మంది విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేసి ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఉందని, కులవివక్షను రూపుమాపేందుకు తెలంగాణలో రోహిత్ వేముల చట్టం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రొఫెసర్ వై.వెంకయ్య మాట్లాడుతూ సమాజంలో కొనసాగుతున్న వివక్షను తిప్పికొట్టకపోతే బానిసలుగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. కేయూ కాలేజెస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ప్రొఫెసర్ వరలక్ష్మి మాట్లాడుతూ విద్యాలయాల్లో వివక్ష నిర్మూలనకు రోహిత్ వేముల చట్టం తప్పనిసరిగా అవసరమన్నారు. కేయూ ప్రొఫెసర్ జి.నమ్మయ్య మాట్లాడుతూ బహుజనుల తలరాత ను మార్చే రాజ్యాంగాన్ని సంరక్షించుకోకపోతే మనమంతా నష్టపోయినట్లేనని, రాజ్యాంగ రక్షణే అందరికీ రక్షణ అని అన్నారు. కేయూ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నాయకుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మానసికంగా ఐక్యమై క్షేత్రస్థాయిలో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. న్యాయవాది బండి మొగిలి మాట్లాడుతూ సామాజికంగా ప్రతి ఒక్కరూ చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ భిక్షాలు, న్యాయవాది దండు మోహన్, డీబీఎఫ్ రాష్ట్ర నాయకుడు చుంచు రాజేందర్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. దూడపాక శ్రీకృష్ణ, మంద నరేష్, శ్రవణ్, అన్నమయ్య, సాయికుమార్, రొడ్డ రాంబాబు, భారత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమలో..

కార్మికులకు చేతినిండా పని

తమిళనాడు చీరల ఆర్డర్లు రాకతో
నేతన్న కుటుంబాలలో సంతోషం

ప్రజానావ, సిరిసిల్ల : తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం టెక్స్టైల్ రంగం కోసం పెద్ద ఎత్తున ఆర్డర్ లు ఇస్తున్నది. ఏజెంట్ల ద్వారా సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తిదారులకు ఈ ఆర్డర్లు అందుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో పాటు తమిళనాడు చీరల ఆర్డర్లు ఇక్కడి కార్మికుల కు ఉపాధి మరింత మెరుగుపడుతున్నది. సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు తమిళనాడు చీరల ఆర్డర్లు ఆసాములకు, కార్మికులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. తమిళనాడు చీరలను తమిళనాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు చీరల పంపిణీ చేస్తుంది. అక్కడ ఈసారి తమిళనాడు ప్రభుత్వం ప్రోగ్రాం (చీరల డిజైన్లు) మార్చింది. దీనితో నాణ్యమైన చీరలు తయారు చేయాలని, ఈసారి ప్రతి సంవత్సరం మాదిరి గానే సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమకు తమిళనాడు చీరలు ఆర్డర్ రావడంతో వస్త్ర పరిశ్రమలోని కార్మికులకు, ఆసాములకు, పరిశ్రమ పెద్దలకు చేతినిండా పని లభించే అవకాశం దొరికిందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా టెక్స్ టైల్ యజమానులు, ఆసాములు సంతోషం వ్యక్తం చేస్తున్న ట్టు చేనేత శాఖ నేత కార్మికుల ఫెసిలేటర్ వేముల మార్కండేయులు తెలిపారు.

అంబాభవాని అలయ ఉత్సవ కమిటీ ఎన్నిక

ప్రజానావ, సిరిసిల్ల : సిరిసిల్లలోని నెహ్రూనగర్ అంబ భవాని ఆలయ ఉత్సవ నూతన కమిటీ ఎన్నిక శివాజీ యోజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సంవత్సరం దేవి నవరాత్రోత్సవాలను నిర్వహించుటకు ఈ సమావేశంలో సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా బూర భాస్కర్ (బాబి), ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా ఎలిగేటి రామానుజం, కోశాధికారిగా దూస వేణులను, అబ్బ భవాని దేవాలయ అధ్యక్షులు చిలుక నారాయణ, గాజుల భాస్కర్, తాటి వెంకన్నల ఆధ్వర్యంలో ఎన్నుకోగా మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని అధ్యక్ష కార్యదర్శులు వెల్లడించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు దూడం శ్రీనివాస్, సిరిసిల్ల రవీందర్, చిల్లగాని మల్లేశం, బూర రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపాధ్యాయుల మార్గనిర్దేశం అవసరం

ప్రజానావ, సిరిసిల్ల : విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రస్మా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రవర్తన, ఆలోచనా విధానంలో వచ్చే మార్పు లను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనించి, అవసరమైనప్పుడు సరైన దిశానిర్దేశం చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షిత మైన వాతావరణం కల్పించాలన్నారు. జిల్లాలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో గుడ్ టచ్–బ్యాడ్ టచ్, బాలల రక్షణ, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, ట్రస్మా రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్‌రావు, శివరాత్రి యాదగిరి, డీటీఓ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ గౌడ్, కరస్పాండెంట్లు, ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

8న జిల్లా కేంద్రంలో..
"ఓట్ బచావో-దేశ్ బచావో" భారీ ర్యాలీ

ప్రజానావ, సిరిసిల్ల: ఇండియా కూటమి ఆధ్వర్యంలో అక్టోబర్ 8న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో "ఓట్ బచావో–దేశ్ బచావో" నిరసన కార్యక్రమం, భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ నాయకులు తెలిపారు. శనివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన కూటమి పార్టీల సమావేశం జరిగింది. సెప్టెంబర్ 30న ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అక్టోబర్ 2 నుంచి 8 వరకు "సేవ్ డెమోక్రసీ వీక్" నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించి, అక్టోబర్ 8న ఆర్డీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పిల్లల బాధ్యతను గుర్తుచేసిన 'తిరగబడ్డ మమకారం'

ప్రజానావ, గోదావరిఖని : వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించాల్సిన బాధ్యత పిల్లలదేనని గుర్తుచేస్తూ రూపొందించిన 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రాన్ని పెద్దపల్లి డీసీపీ రామ్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్‌లో లఘుచిత్రాన్ని విడుదల చేసి విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆస్తులను అనుభవిస్తూ, వృద్ధాప్యంలో వారిని వృద్ధాశ్రమాలకు పంపడం బాధాకరమన్నారు. యువతలో తల్లిదండ్రుల పట్ల బాధ్యతను పెంపొందించేలా చిత్రాన్ని రూపొందించిన యానిట్‌ను అభినందించారు. దర్శకుడు చంద్రపాల్ మొబైల్ ఫోన్‌తోనే చిత్రీకరణ, డబ్బింగ్, రీ–రికార్డింగ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. చిత్రంలో నటించిన మేజిక్ రాజా, రజితతో పాటు నటీనటులను ప్రశంసించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సినీ రంగ ప్రముఖులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి

ప్రజానావ, వేములవాడ: ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ఇతర అంశాలను తెరపైకి తీసుకువచ్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆరోపించారు. శనివారం వేములవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు రూ.5.04 లక్షల పరిహారం ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని, సంకేపల్లిలోని 45 కుటుంబాలతో పాటు ముంపు బాధితులకు పరిహారం ఎప్పటిలోగా ఇస్తారో తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. హామీ అమలు సాధ్యం కాకపోతే బాధితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూ అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ప్రభుత్వం ఆధారాలు బయటపెట్టాలని కోరారు. కలెక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు చెబుతున్న 2,400 ఎకరాల భూముల వివరాలను గ్రామాల వారీగా, సర్వే నంబర్లతో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఆర్‌టీఐ ద్వారా వివరాలు కోరినట్లు తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయో, భక్తులకు పూర్తిస్థాయి దర్శనాలు ఎప్పటి నుంచి అందుబాటులోకి వస్తాయో ప్రభుత్వం తేదీ ప్రకటించాలని కోరారు. గుడిచెరువు రింగ్‌బండ్ కోసం 22 ఎకరాల భూసేకరణ పూర్తి చేసి పనులు చేపట్టాలని అన్నారు. మల్కపేట రిజర్వాయర్‌ను మిడ్ మానేరు నీటితో నింపి, చందుర్తి, రుద్రంగి తదితర ప్రాంతాల్లోని చెరువులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. యువత, మహిళలకు ఇచ్చిన ఉపాధి హామీలు, ఆక్వా హబ్ ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమ్మపల్లి ఆటో యూనియన్
నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడిగా మల్యాల మధూకర్

ప్రజానావ, కోనరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం సభ్యులు ఎన్నుకున్నారు. యూనియన్ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా మల్యాల మధూకర్, ఉపాధ్యక్షుడిగా బండెల ధర్మపురి, క్యాషియర్‌గా చీకటి దేవయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులందరూ ఐకమత్యం తో ముందుకు సాగుతూ, యూనియన్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని కోరారు. యూని యన్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు ధన్యవాదాలు తెలిపారు..

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ప్రజానావ, వేములవాడ : వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు రెండో రోజు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. పోటీలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి 68 జట్లకు చెందిన సుమారు 1,300 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారు.

కొలతలు తేడా.. దుస్తులు అరకొర

- మూడు నెలలు దాటినా పూర్తి కాని పంపిణీ
- కొలతలు, నాణ్యతపై విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన

ప్రజానావ, నిజామాబాద్: పేద విద్యార్థులకు ఉచిత యూనిఫాం అందించడం కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, పాఠశాలకు గౌరవంగా వెళ్లే హక్కుకు సంబంధించిన సహాయమని, అది విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే సరైన కొలతలు, నాణ్యతతో పూర్తిస్థాయిలో అందినప్పుడే పథకం లక్ష్యం నెరవేరుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. అయితే 2026–27 విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు దాటినా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాం పంపిణీ పూర్తికాలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని చోట్ల అందిన దుస్తులు విద్యార్థులకు సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కొలతల్లో తేడాలతో షర్టులు, ప్యాంట్లు, స్కర్టులు ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. బట్టల నాణ్యత కూడా ఆశించిన స్థాయిలో లేదన్న ఫిర్యాదులు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో 970 ప్రభుత్వ పాఠశాలల్లో 66,836 మంది విద్యార్థులు చదువుతున్నారని, కామారెడ్డి జిల్లాలో 1,020 ప్రభుత్వ పాఠశాలల్లో 81,039 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నా రని, వీరికి రెండు జతల ఉచిత యూనిఫాంలు అందించాల్సి ఉందని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎన్ని పాఠశాలలకు పూర్తిస్థాయిలో యూనిఫాంలు చేరాయి? విద్యార్థుల సైజుల వారీగా కొలతలు తీసుకున్నారా? తప్పు సైజు వచ్చిన వారికి ప్రత్యామ్నాయ దుస్తులు ఇచ్చే విధానం ఉందా? యూనిఫాం నాణ్యతను ఎవరు తనిఖీ చేస్తున్నారు? మహిళా స్వయం సహాయక సంఘాలకు కుట్టింపు బాధ్యతలు అప్పగించినట్ల యితే, వారు కుట్టిన దుస్తుల నాణ్యతను ఎవరు పరిశీలిస్తు న్నారు? ఒక జత మాత్రమే అందుకున్న విద్యార్థులకు రెండో జత ఎప్పుడు అందుతుంది? ఇంకా పంపిణీ కాని చోట్ల ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అధికారిక గణాంకాల్లో చూపిస్తున్న పంపిణీకి, క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితికి పొంతన ఉందా? అన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉందని తల్లిదండ్రులు కోరుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఒకే సైజును ఎక్కువగా ఇవ్వడం, షర్ట్, ప్యాంట్ లేదా స్కర్ట్ పరిమాణాల్లో తేడాలు ఉండటం, కొందరికి ఒక జత మాత్రమే అందడం, మరికొందరికి పూర్తి సెట్ అందకపోవడం, దుస్తులు ఆలస్యంగా రావడంతో పాత యూనిఫాంలతోనే పాఠశాలలకు హాజరుకావాల్సి రావడం వంటి సమస్యలు ఉన్నాయని వారు చెబుతున్నారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు, ఉన్నతాధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల యూనిఫాం పంపిణీపై మరింత పర్యవేక్షణ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థలపై చూపుతున్న శ్రద్ధతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల అవసరాలపైనా అదే స్థాయిలో దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. యూనిఫాం పంపిణీలో జాప్యం, కొలతల్లో లోపాలు, నాణ్యతపై అనుమానాలు, పర్యవేక్షణ కొరవడటం వంటి అంశాలపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం విద్యార్థులకు అవసరమైన దుస్తులు, నోట్‌బుక్‌లు, ఇతర సామగ్రిని సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించింది. పాఠశాలలు ప్రారంభమైన రోజునే ఒక జత యూనిఫాం, నెలలోపు రెండో జత అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఆదేశించారు. నాణ్యతలో రాజీ పడితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విద్యాసంవత్సరంలో యూనిఫాంల కుట్టింపు బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించడంతో పాటు కేంద్రీకృత కొనుగోలు విధానాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే వస్త్రం సరఫరాలో జాప్యం, కుట్టింపు ఆలస్యం, పాఠశాలలకు దుస్తుల చేరవేతలో సమన్వయ లోపం వంటి కారణాలతో పంపిణీ ప్రక్రియ ఆలస్యమైందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కూడా విద్యాసంవత్సరం ప్రారంభమైన మూడు నెలల తర్వాత పెద్ద సంఖ్యలో విద్యార్థులకు యూనిఫాంలు అందలేదని ఇటీవలి నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా అందాల్సిన యూనిఫాం పథకం లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, కొలతలు, నాణ్యత, రెండు జతల పంపిణీ, సరఫరా లోపాలను వెంటనే సరిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

అక్రమంగా మట్టి తరలించిన వారిపై కేసు నమోదు

- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శీతల్
- ప్రజానావ కథనానికి స్పందన

ప్రజానావ, కోనరావుపేట: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట సెక్షన్ పరిధిలోని నిమ్మపల్లి బీట్ అటవీ భూమి నుంచి రాత్రివేళల్లో అక్రమంగా మట్టి తరలింపుపై 'ప్రజానావ' దినపత్రికలో ఈ నెల 2న ప్రచురితమైన కథనానికి అటవీ శాఖ అధికారులు స్పందించారు. కథనంపై స్పందించిన రేంజ్ ఆఫీసర్ శీతల్ శనివారం అక్రమంగా మట్టి తరలించినట్లు సమాచారం అందిన ప్రదేశాన్ని సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి, రూ.30 వేల జరిమానా విధించినట్లు ఆమె తెలిపారు. అటవీ భూములను ఆక్రమించడం, అనుమతులు లేకుండా మట్టి లేదా ఇతర అటవీ సంపదను తరలించడం, అటవీ ప్రాంతానికి నష్టం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ శీతల్ హెచ్చరించారు. అక్రమంగా మట్టి తరలింపు జరిగిన ప్రాంతంలోకి ఎవరూ ప్రవేశించకుండా సెక్షన్ ఆఫీసర్ బీర్బల్, బీట్ ఆఫీసర్ సుదర్శన్ ఆధ్వర్యంలో కందకాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు

మద్యం తాగించి.. లక్ష కాజేసి పరార్

- ఇంటి యజమానిని నమ్మించిన కిరాయిదారు
- ఫోన్‌పే ద్వారా నగదు బదిలీ

ప్రజానావ, కాజీపేట: ఇంటి యజమానితో చనువుగా ఉంటూ నమ్మకం పెంచుకున్న ఓ కిరాయిదారు మద్యం తాగించి, ఆయన సెల్‌ఫోన్ నుంచి దాదాపు రూ.లక్షను తన ఫోన్‌పే ఖాతాకు బదిలీ చేసుకుని భార్య, పిల్లలతో కలిసి ఉడాయించిన ఘటన కాజీపేట పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వేలో ఉద్యోగ విరమణ పొందిన బాషా మియా (68) భార్యతో కలిసి కాజీపేట పట్టణంలోని విష్ణుపురిలో నివాసం ఉంటున్నారు. కొన్ని నెలల క్రితం ఉత్తరప్రదేశ్‌కు చెందిన సోను తన భార్య, పిల్లలతో కలిసి బాషా మియా ఇంట్లో అద్దెకు దిగాడు. పట్టణంలో సోను పానీపూరీ వ్యాపారం చేస్తుండేవాడు. కొంతకాలానికి బాషా మియాకు, సోనుకు పరిచయం పెరగడంతో ఇంటి యజమానికి ఏదైనా అవసరం వచ్చినప్పుడు సోనుతో పనులు చేయించుకునేవాడు. ఈ క్రమంలో వారం రోజులుగా సోను బాషా మియాకు మద్యం తాగిస్తున్నట్లు తెలిసింది. ఓ రోజు మద్యం మత్తులో బాషా మియా ఉండటాన్ని గమనించిన సోను ఇదే అదనుగా భావించాడు. ఆయన సెల్‌ఫోన్‌ను తీసుకుని అందులోని ఫోన్‌పే ఖాతా ద్వారా దాదాపు రూ.లక్షను తన ఫోన్‌పే ఖాతాకు బదిలీ చేసుకున్నాడు. మరుసటి రోజు మత్తు నుంచి తేరుకున్న బాషా మియా తన బ్యాంకు ఖాతాను పరిశీలించగా రూ.లక్ష సోను ఫోన్‌కు బదిలీ అయినట్లు గుర్తించాడు. వెంటనే సోను కోసం వెతకగా అప్పటికే అతడు తన భార్య, పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిసింది. దీంతో మోసపోయానని తెలుసుకున్న బాషా మియా లబోదిబోమంటూ కాజీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

మట్టిలో చిక్కుకున్న జేసీబీ డ్రైవర్

- టిప్పర్‌లో మట్టి లోడ్ చేస్తుండగా ప్రమాదం
- మూడు జేసీబీలతో సహాయక చర్యలు

ప్రజానావ, కల్లూరు: ఖమ్మం జిల్లా కల్లూరు మండలం వెన్నవల్లి గుట్ట వద్ద మట్టి లోడ్ చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. టిప్పర్‌లోకి మట్టిని లోడ్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మట్టి జేసీబీపై పడటంతో డ్రైవర్ మట్టికింద చిక్కుకుపోయాడు. సమాచారం అందుకున్న ఎస్సై హరిత తన సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టికింద చిక్కుకున్న జేసీబీ డ్రైవర్‌ను బయటకు తీసేందుకు మూడు జేసీబీలతో మట్టిని తొలగించే పనులు కొనసాగుతున్నాయి.



ఫ్లైదుబాయ్ ఘటన ఉగ్రదాడే

- **విమానాన్ని కూల్చేందుకు కోపైలట్ కుట్ర**
- **కాక్‌పిట్‌లో కెప్టెన్‌పై గొడ్డలితో దాడి**

న్యూఢిల్లీ: ఫ్లైదుబాయ్ విమానంలో భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై సహ పైలట్ హమామ్ అల్ హమామీ జరిపిన దాడి ఉగ్రవాద చర్యేనని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రాసిక్యూటర్లు ధ్రువీకరించారు. దుబాయ్ నుంచి టెల్‌అవీవ్‌కు వెళ్తున్న విమానాన్ని తన ఆధీనంలోకి తీసుకుని, దాన్ని కూల్చివేసేందుకు హమామ్ కుట్ర పన్నినట్లు అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్‌కు బయలుదేరిన ఫ్లైదుబాయ్ బోయింగ్ 737 విమానం సుమారు 34 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కాక్‌పిట్‌లో ఉన్న క్రాష్ యాక్స్‌ను తీసుకున్న హమామ్.. కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై దాడికి పాల్పడ్డాడు. దీంతో విమానం నియంత్రణ కోల్పోయి నిమిషానికి 23 వేల అడుగుల వేగంతో కిందికి పడిపోవడం ప్రారంభించింది. క్షణాల్లోనే విమానం 15,600 అడుగుల ఎత్తుకు చేరుకుంది. తీవ్ర ప్రమాదకర పరిస్థితుల్లోనూ కెప్టెన్ స్మిత్ అపార ధైర్యసాహసాలు ప్రదర్శించారు. హమామ్‌తో పోరాడుతూనే కాక్‌పిట్ తలుపును తెరవడంతో విమాన సిబ్బంది, ప్రయాణికులు అప్రమత్తమై కోపైలట్‌ను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. విమానంలో ఉన్న మరో ఇద్దరు పైలట్ల సహకారంతో కెప్టెన్ స్మిత్ విమానాన్ని సౌదీ అరేబియాలోని తబుక్ నగరంలో సురక్షితంగా అత్యవసర ల్యాండింగ్ చేశారు. కెప్టెన్ సమయస్ఫూర్తి, సిబ్బంది అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై యూఏఈ అటార్నీ జనరల్ హమద్ సైఫ్ అల్ షమ్సీ ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించారు. దాడి వెనుక ఉన్న ఉగ్రవాద సంబంధాలపై ప్రత్యేక బృందం విచారణ కొనసాగిస్తోంది. నిందితుడు హమామ్ అల్ హమామీ సొంత దేశమైన ఒమన్‌లోనే తీవ్రవాద భావజాలం కారణంగా విమానాలు నడపకుండా నిషేధానికి గురైనట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. చాలాకాలం సిరియాలో గడిపిన అతను అక్కడ తీవ్రవాద భావజాలానికి ఆకర్షితుడై అనంతరం యూఏఈకి వచ్చినట్లు తెలుస్తోంది. ఫ్లైదుబాయ్‌లో కేవలం ఎనిమిది నెలల క్రితమే చేరిన హమామ్.. అంతకుముందు ఒమన్ ఎయిర్, రాయల్ ఎయిర్ మారోక్ సంస్థల్లో పనిచేసినట్లు సమాచారం. ఘటనకు కొన్ని గంటల ముందు అతని సామాజిక మాధ్యమ ఖాతాల్లో ఉగ్రవాద భావజాలానికి సంబంధించిన పోస్టులు కనిపించినట్లు అధికారులు గుర్తించారు. ఇజ్రాయెల్ విమానాన్ని జూమ్ చేస్తూ చిత్రీకరించిన వీడియోతో పాటు అల్‌ఖైదా నాయకుడు అల్‌జవహరీ చిత్రాలు, మక్కా, మదీనా, జెరూసలేం పవిత్ర స్థలాలతో కూడిన కృత్రిమ మేధతో రూపొందించిన చిత్రాన్ని అతను పోస్టు చేసినట్లు సమాచారం.

కాంగ్రెస్-సీజేపీ మధ్య మాటల యుద్ధం

- **'రాజ్యాంగానికి మేమే కాపలాదారులం' అంటూ విమర్శలు**
- **'నాటకాలు ఆపండి' అంటూ కాంగ్రెస్ ఎదురుదాడి**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటూ సామాజిక మాధ్యమాల వేదికగా పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. రాజ్యాంగానికి తామే కాపలాదారులమన్నట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని సీజేపీ నేతలు విమర్శించగా.. ఇలాంటి నాటకాలు ఆపాలని కాంగ్రెస్ ప్రతినిధి రీతమ్ సింగ్ మండిపడ్డారు. ఇటీవల అసోంలో సీజేపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనతో పాటు, ఆ పార్టీ అధినేత అభిజీత్ దీప్కేకు లభించిన ప్రచారాన్ని కాంగ్రెస్ ప్రస్తావించడమే ఈ వివాదానికి కారణమైంది. అసోం విద్యావ్యవస్థను పరిశీలించడంతోపాటు వరద పరిస్థితిని అంచనా వేయడానికి సీజేపీ నేతలు గువాహటికి వెళ్లిన సమయంలో పోలీసులు ఆశుతోష్ రాంకాతోపాటు పలువురు నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నట్లు సీజేపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనపై సీజేపీ తీవ్రంగా స్పందించింది. అయితే ఆ సమయం లో అసోం కాంగ్రెస్ నేతలు సీజేపీ నాయకులను కలిసేందుకు ప్రయత్నించగా.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ కార్యక్రమమని, అందువల్ల కాంగ్రెస్ నేతలను కలవలేమని సీజేపీ నాయకులు చెప్పారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రీతమ్ సింగ్ తాజాగా ఆరోపించారు. అసోంలో సీజేపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న అనంతరం వారికి అక్కడి కాంగ్రెస్ నేతలే సహాయం చేశారని ఆయన పేర్కొన్నారు. అయినప్పటికీ సీజేపీ నేతలు అసోం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్‌ను కలవడానికి నిరాకరించారని, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి వచ్చిన ఆదేశాల కారణంగానే కాంగ్రెస్ నేతలను కలవలేదని రీతమ్ సింగ్ విమర్శించారు. ఈ నేపథ్యంలో సీజేపీ అగ్రనేత ఆశుతోష్ రాంకా చేసిన సామాజిక మాధ్యమ పోస్టుపైనా కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ చేస్తూ సీజేపీ అధినేత అభిజీత్ దీప్కే ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం విజయవంతం కావడంతో దీప్కేకు విస్తృత ప్రచారం లభించిందని రాంకా పేర్కొన్నారు. దేశంలో చాలా కాలం తర్వాత లక్షలాది మందిని కదిలించిన అభిజీత్ దీప్కే సాధించిన విజయాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు, ఆయన స్థాయిని తగ్గించేందుకు కొందరు స్వయం ప్రకటిత ఉదారవాదులు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ మొత్తం వర్గం సామాజిక మాధ్యమాల్లోనే పరిమితమై ఉందని, అయినప్పటికీ తామే ప్రజాస్వామ్యానికి రక్షకులమని భావిస్తోందంటూ రాంకా విమర్శించారు. ఇందులో కాంగ్రెస్ పేరును నేరుగా ప్రస్తావించకపోయినా ఆ వ్యాఖ్యలు ఆ పార్టీని ఉద్దేశించినవేనని కాంగ్రెస్ వర్గాలు భావించాయి. ఇదే అంశంపై సీజేపీ మరో నేత సౌరవ్ దాస్ కూడా స్పందించారు. రాజ్యాంగాన్ని తామే రక్షిస్తున్నామని చెప్పుకునే మరో పార్టీ కూడా ఇదే విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. బీజేపీకి సంబంధించిన ఎకో సిస్టమ్ కాకుండా మరో పార్టీకి చెందిన వ్యవస్థ కూడా తమకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించారు. అయితే, ఆ ప్రయత్నాలతో తమను విడదీయలేరని, వారి ఎత్తులు ఫలించవని సౌరవ్ దాస్ పేర్కొన్నారు. సీజేపీ నేతల ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్‌ను ఉద్దేశించినవిగా భావించిన నేపథ్యంలో రీతమ్ సింగ్ స్పందిస్తూ ఆ పార్టీపై ఎదురుదాడికి దిగారు. దీంతో కాంగ్రెస్, సీజేపీ మధ్య కొనసాగుతున్న రాజకీయ విమర్శలు మరింత తీవ్రతరమయ్యాయి.

అమెరికాలో హిందూ ఆలయంపై ఇటుకలతో దాడి

న్యూయార్క్: అమెరికాలోని ఓహియో రాష్ట్రంలో హిందూ ఆలయంపై దాడి జరిగింది. రిచ్‌మండ్ హైట్స్‌లోని శ్రీ స్వామినారాయణ్ వడ్తల్ ధామ్ హిందూ మందిర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు ఇటుకలతో దాడి చేసినట్లు హిందూ అమెరికన్ ఫౌండేషన్ వెల్లడించింది. ఈ దాడిలో ఆలయంలోని కిటికీలు దెబ్బతిన్నట్లు తెలిపింది. ఆలయంలో పూజారులు, భక్తులు ఉన్న సమయంలోనే ఇటుకలతో దాడి జరిగినట్లు సమాచారం. ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆలయానికి సమీపంలో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హిందూ అమెరికన్ ఫౌండేషన్ ఆలయ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పేర్కొంది. ఇదిలా ఉండగా అమెరికాలో భారతీయ సంతతికి చెందిన ప్రజలపై ఇటీవల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన ప్రాధాన్యం సంతరించుకుంది. ఆలయంపై దాడికి గల కారణాలు, నిందితుల వివరాలు ఇంకా వెల్లడికాలేదు.

సొంత ఎమ్మెల్యేపైనే ఆప్ వేటు

- **ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతపై ప్రశ్నించిన సుఖ్‌పీర్ మైసేర్ఖానా సస్పెన్షన్**
- **గంటల వ్యవధిలోనే పార్టీ నిర్ణయం**

చండీగఢ్: పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ తన సొంత ఎమ్మెల్యేపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. మౌర్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే సుఖ్‌పీర్ సింగ్ మైసేర్ఖానాను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డారన్న కారణాలతో పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆప్ ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతపై తన సొంత ప్రభుత్వాన్నే ప్రశ్నిస్తూ సుఖ్‌పీర్ మైసేర్ఖానా ఫేస్‌బుక్ లైవ్‌లో మాట్లాడిన కొద్దిసేపటికే పార్టీ ఈ చర్య తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సుమారు 14 నిమిషాల పాటు సాగిన ఆ వీడియోలో పంజాబ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, ముఖ్యంగా తన నియోజకవర్గంలోని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తాను పలుమార్లు కోరినా సమస్య పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు. తన పిల్లలు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారని, అక్కడ ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సుఖ్‌పీర్ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయు లను నియమించాలని పార్టీ అధిష్ఠానంతోపాటు ముఖ్యమంత్రి భగవంత్ మాన్, మాజీ ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని ఆరోపించారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వ విద్యా విధానంపై చర్చ మొదలైంది. అయితే సుఖ్‌పీర్ వ్యాఖ్యలను ఆప్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలుగా, క్రమశిక్షణా రాహిత్యంగా పేర్కొంటూ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. సుఖ్‌పీర్ 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ తరపున మౌర్ నియోజకవర్గం నుంచి విజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తనపై పార్టీ తీసుకున్న నిర్ణయంపై ఆయన స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలలో తాను మాత్రమే తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తున్నానని, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తనకు ఉన్న నమ్మకం కారణంగానే పిల్లలను అక్కడ చదివిస్తున్నానని చెప్పారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను ప్రస్తావించడం కూడా అదే కారణంతో నేనని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, సుఖ్‌పీర్ చేసిన ఆరోపణలను పంజాబ్ విద్యాశాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్ రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలుగా అభివర్ణించారు. మౌర్ నియోజకవర్గంలో 90 శాతానికి పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయని, రామ్మగర్‌లోని స్కూల్ ఆఫ్ ఎమినెన్స్‌లో 580 మంది విద్యార్థులకు 30 పోస్టులకు గాను 25 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. పంజాబ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సొంత పార్టీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే బహిరంగంగా ప్రశ్నలు లేవనెత్తడం, ఆ వెంటనే ఆయనపై ఆప్ క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

దోడా ఆస్పత్రిలో బురఖా వివాదం

జమ్మూకశ్మీర్: జమ్మూకశ్మీర్‌లోని దోడా ప్రభుత్వ ఆస్పత్రిలో బురఖా అంశం వివాదానికి దారితీసింది. బురఖా ధరించి విధులకు హాజరైన తమను లేబర్ రూమ్‌లోకి అనుమతించలేదని ఆరోపిస్తూ నర్సింగ్ ఇంటర్న్‌లు, విద్యార్థినులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై ఆస్పత్రి యాజమాన్యం స్పందించి విచారణ కోసం ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 30న కొందరు నర్సింగ్ విద్యార్థినులు బురఖా ధరించి విధులకు హాజరయ్యారు. అయితే గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ మధు చిబ్ బురఖా ధరించిన కారణంగానే తమను లేబర్ రూమ్‌లోకి అనుమతించలేదని విద్యార్థినులు ఆరోపించారు. ఈ మేరకు ఆస్పత్రి యాజమాన్యానికి ఫిర్యాదు చేసిన వారు.. తమ మత విశ్వాసాలను కించపరిచేలా డాక్టర్ మాట్లాడారని ఆరోపించారు. ఆమె క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ విధులను బహిష్కరించారు. ఈ వివాదంపై ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇర్ఫాన్ తసద్దుఖ్ స్పందిస్తూ.. ఘటన కేవలం పొరపాటున జరిగినదేనని తెలిపారు.

మమత కాలికి గాయం నిజమేనా?

- **2021 నాటి ఘటనపై సువేందు అధికారి సంచలన ఆరోపణలు**
- **విచారణకు ఆదేశం.. ఖండించిన టీఎంసీ**

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి 2021 అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో జరిగిన కాలి గాయంపై మరోసారి వివాదం తెరపైకి వచ్చింది. నాటి ఘటనలో మమతకు అసలు ఎలాంటి ఎముక విరుగు లేదా ఎముక స్థానభ్రంశం జరగలేదని, కాలి గాయం పేరుతో తప్పుడు ప్రచారం చేశారంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారి ఆరోపించారు. ఈ వ్యవహారంపై తాజా విచారణ చేపట్టనున్నట్లు శనివారం ప్రకటించారు. నందిగ్రామ్‌లోని బిరులియా, రేయాపారా ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తనను తోసివేయడంతో కారు తలుపు కాలికి బలంగా తగిలి గాయమైందని 2021లో మమత పేర్కొన్నారు. అనంతరం ఆమెను కోల్‌కతాలోని ఎస్ఎస్‌కేఎం ఆస్పత్రికి తరలించగా, పరీక్షల అనంతరం ఎడమ కాలి మడమ, పాదానికి గాయాలతో పాటు శరీరంలోని పలు ప్రాంతాల్లో నొప్పి, గాయాలు ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. చికిత్స అనంతరం కాలి భాగానికి కట్టు వేసుకుని ఆస్పత్రి నుంచి బయటకు వచ్చిన మమత.. ఆ తర్వాత ఎన్నికల ప్రచారాన్ని వీల్‌చైర్‌లో కొనసాగించారు. ఈ ఘటనతో ఆమెకు ప్రజల్లో సానుభూతి ఏర్పడింది. అయితే తాజాగా సువేందు అధికారి ఈ ఘటనపై ప్రశ్నలు లేవనెత్తారు. మమతకు కాలు విరగలేదని, ఎముకకు గాయం లేదా స్థానభ్రంశం జరిగినట్లు ఆధారాలు లేవని పేర్కొన్నారు. బాంగూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్సెస్ వైద్య నివేదికలో ఎలాంటి ఎముక విరుగు లేదా స్థానభ్రంశానికి ఆధారాలు లేవని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఘటనపై విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రస్తుతం పూర్తి వివరాలను వెల్లడించలేమని, అది ముగిసిన తర్వాత మరిన్ని వివరాలను వెల్లడిస్తామని సువేందు అధికారి చెప్పారు. ఇదే సమయంలో మమత కాలి గాయం గురించి తప్పుడు ప్రచారం చేసి నందిగ్రామ్ ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన ఆరోపించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ 294 స్థానాల్లో 216 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 77 స్థానాల్లో విజయం సాధించింది. అయితే నందిగ్రామ్‌లో మాత్రం మమతా బెనర్జీపై సువేందు అధికారి విజయం సాధించారు. ప్రస్తుతం నందిగ్రామ్‌లో ఉప ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే మమత కాలి గాయం వ్యవహారంపై సువేందు చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా, ముఖ్యమంత్రి ఆరోపణలను టీఎంసీ తీవ్రంగా ఖండించింది. మమతకు గాయం కాలేదని సువేందు అధికారి ఎలా చెబుతారని ఆ పార్టీ నేతలు ప్రశ్నించారు. వైద్య నివేదికలు, నాటి చికిత్సకు సంబంధించిన వివరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇప్పుడు కొత్త ఆరోపణలు చేయడం సరికాదని విమర్శించారు.

టర్కీ నుంచి డ్రగ్స్ కింగ్‌పిన్ నవ్‌ప్రీత్ సింగ్ భారత్‌కు

- **నకిలీ గుర్తింపుతో టర్కీ పౌరసత్వం**
- **అఫ్గానిస్థాన్ నుంచి భారత్‌కు హెరాయిన్, మెథాంఫెటమైన్ సరఫరా**

న్యూఢిల్లీ: టర్కీలో ఉంటూ అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నవ్‌ప్రీత్ సింగ్‌ను భారత్‌కు తీసుకొచ్చినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. టర్కీ ప్రభుత్వంతో సమన్వయం చేసి అతని డిపోర్టేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. నవ్‌ప్రీత్ సింగ్ 'నవాబ్ విర్క్' అనే నకిలీ గుర్తింపుతో టర్కీ పౌరసత్వం పొందినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అఫ్గానిస్థాన్ నుంచి హెరాయిన్, మెథాంఫెటమైన్ తదితర మాదకద్రవ్యాలను భారత్‌కు అక్రమంగా తరలిస్తున్న అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌లో అతను కీలకంగా వ్యవహరించినట్లు దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి. భారత ఏజెన్సీలు అతని అసలు గుర్తింపును గుర్తించి టర్కీలో అతని ఆచూకీని కనుగొన్న అనంతరం అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి భారత్‌కు తీసుకొచ్చినట్లు అమిత్ షా తెలిపారు. ప్రస్తుతం అతడిని డ్రగ్స్ అక్రమ రవాణా, ఇతర నేరాలకు సంబంధించిన కేసుల్లో అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు కేంద్రం వెల్లడించింది. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, నార్కో కార్టెళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని అమిత్ షా పేర్కొన్నారు. కాగా నవ్‌ప్రీత్ సింగ్ భారత్‌లో నిర్వహించినట్లు ఆరోపిస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లో అతని సమీప బంధువు ప్రభ్‌దీప్ సింగ్ కూడా కీలకంగా వ్యవహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. భారత్‌లో డ్రగ్స్ సరఫరా, రవాణా కార్యకలాపాలను ప్రభ్‌దీప్ నిర్వహించినట్లు అధికారులు ఆరోపించారు. 358 కిలోల హెరాయిన్ స్వాధీనం కేసులో నిందితుడైన ప్రభ్‌దీప్ సింగ్ 2023లో భారత్ నుంచి పరారయ్యాడు. అతనిపై ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు జారీ కావడంతో అజర్‌బైజాన్‌లో అతని ఆచూకీని భారత దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. అనంతరం సీబీఐ, ఢిల్లీ పోలీసుల సమన్వయంతో అతడిని అజర్‌బైజాన్ నుంచి భారత్‌కు తీసుకొచ్చారు.

జోధ్‌పుర్‌లో తరంగ్ శక్తి-2026

- **భారత్‌తో తొలిసారి ఎఫ్–35ఏ సంయుక్త విన్యాసం**
- **8 దేశాల వైమానిక దళాల భాగస్వామ్యం**

జోధ్‌పుర్: భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ వైమానిక యుద్ధ విన్యాసాల రెండో ఎడిషన్ 'తరంగ్ శక్తి–2026' రాజస్థాన్‌లోని జోధ్‌పుర్ వైమానిక స్థావరంలో కొనసాగుతోంది. ప్రపంచంలోని పలు దేశాల వైమానిక దళాలకు చెందిన యుద్ధ విమానాల భాగస్వామ్యంతో స్నేహభావం, పరస్పర సహకారానికి ప్రతీకగా ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నారు. 'పవర్ ఇన్ పార్ట్‌నర్‌షిప్, ట్రస్ట్ ఇన్ ది స్కై' అనే నినాదంతో చేపట్టిన ఈ విన్యాసాలు సెప్టెంబర్ 26న ప్రారంభమై అక్టోబర్ 12 వరకు కొనసాగనున్నాయి. అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా, గ్రీస్, యూఏఈ, శ్రీలంక, బంగ్లాదేశ్ వైమానిక దళాలు నేరుగా పాల్గొంటుండగా.. మరో 32 దేశాలు విన్యాసాలను పరిశీలిస్తున్నాయి. అమెరికా వైమానిక దళానికి చెందిన ఐదో తరం యుద్ధ విమానం ఎఫ్–35ఏ లైట్నింగ్–2 ఈ విన్యాసాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత వైమానిక స్థావరం నుంచి భారత వైమానిక దళంతో కలిసి ఎఫ్–35ఏ సంయుక్త విన్యాసంలో పాల్గొనడం ఇదే తొలిసారి. భారత వైమానిక దళానికి చెందిన రఫేల్, సుఖోయ్–30ఎంకేఐ, మిరాజ్–2000, జాగ్వార్, మిగ్–29, స్వదేశీ తేజస్ యుద్ధ విమానాలు కూడా విన్యాసాల్లో తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. విదేశీ దళాలకు చెందిన ఫ్రెంచ్ రఫేల్ యుద్ధ విమానాలు, ఏ400ఎం రవాణా విమానం, ఎంఆర్‌టీటీ ఏరియల్ రీఫ్యూయలింగ్ విమానం, యూఏఈకి చెందిన ఎఫ్–16 యుద్ధ విమానాలు, జర్మనీ యూరోఫైటర్ టైఫూన్ విమానాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వివిధ దేశాల వైమానిక దళాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, సంయుక్త వ్యూహాత్మక పోరాట సామర్థ్యాలను మెరుగుపరచడం, వాయు రక్షణ కార్యకలాపాలు, గగనతలంలోనే ఇంధనం నింపుకునే సామర్థ్యాలను అభ్యసించడం ఈ విన్యాసాల ప్రధాన ఉద్దేశమని వైస్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ తెలిపారు. అంతేకాకుండా భారతదేశం అభివృద్ధి చేస్తున్న స్వదేశీ రక్షణ సాంకేతికత, వైమానిక సామర్థ్యాలను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించేందుకు ఈ విన్యాసాలు ఉపయోగపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

సీఎన్‌జీ నింపుతుండగా కారు పేలుడు

వడోదర: గుజరాత్‌లోని వడోదర జిల్లాలో కర్జన్ సమీపంలో జాతీయ రహదారి 48పై సీఎన్‌జీతో నడిచే కారు ఇంధనం నింపుతుండగా భారీ శబ్దంతో పేలిపోయింది. అక్టోబర్ 1న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జిందాల్ కంపెనీకి ఎదురుగా ఉన్న సీఎన్‌జీ బంకులోని పంపు బే వద్ద కారును నిలిపిన డ్రైవర్.. ఇంధనం నింపుతుండగా బయటకు వెళ్లాడు. అదే సమయంలో ఒక్కసారిగా కారు పేలి మంటలు చెలరేగాయి. భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు ఉలిక్కిపడ్డారు. బంకు సిబ్బంది అప్పటికి కొంత దూరంలో ఉండటంతో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. పేలుడు ధాటికి కారు పలు భాగాలు ధ్వంసమయ్యాయి. అద్దాలు పగిలి కొంత దూరం ఎగిరిపడ్డాయి. సమీపంలో ఉన్న మరో రెండు వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. సీఎన్‌జీ బంకులోని కొన్ని వస్తువులు సైతం ధ్వంసమై భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. అయితే పేలుడుకు కచ్చితమై న కారణం ఇంకా తెలియరాలేదు. ఈ ఘటన సీఎన్‌జీ బంకుల వద్ద వాహనాల భద్రతా తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాల్సిన అవసరాన్ని మరోసారి స్పష్టం చేసింది. సీఎన్‌జీ నింపే సమయంలో డ్రైవర్లు, ప్రయాణికులు వాహనం నుంచి బయటకు వెళ్లడం, బంకుల్లో భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడం ఈ ప్రమాదం తెలియజేసింది.

బిహార్‌ను ముంచెత్తిన వరదలు

- **ఆరు జిల్లాల్లో ఐదు లక్షల మందిపై ప్రభావం**
- **సహాయక ప్యాకెట్ తలపై పడి వృద్ధుడి మృతి**

పాట్నా: నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో బిహార్‌లోకి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. గండక్ బ్యారేజ్ నుంచి భారీగా నీరు విడుదల కావడంతో ఆరు జిల్లాల్లో సుమారు ఐదు లక్షల మంది వరద ప్రభావానికి గురయ్యారు. మోతిహరి, బెట్టియా, ముజఫర్‌పూర్, శరణ్, దర్భంగా, గోపాల్ గంజ్ జిల్లాల్లో గంగా, గండక్, కోసి నదులు ప్రమా దకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా నదుల పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో వరద నీరు చేరడంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో హెలికాప్టర్ నుంచి బాధితులకు సహాయ ప్యాకెట్లను అందిస్తున్నారు. అయితే శరణ్ జిల్లాలో జరిగిన విషాద ఘటనలో హెలికాప్టర్ నుంచి విసిరిన సహాయ ప్యాకెట్ తలపై పడటంతో 58 ఏళ్ల వృద్ధుడు మృతి చెందాడు. అమ్నౌర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్సురాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం వద్ద ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన అనిల్ కుమార్ సింగ్ సహాయ ప్యాకెట్ కోసం అక్కడ ఉన్న సమయంలో హెలికాప్టర్ నుంచి విసిరిన ప్యాకెట్ నేరుగా అతని తలపై పడింది. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందా డు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహా న్ని పోస్టుమార్టం కోసం స్థానిక ఆస్పత్రికి తరలించా రు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వరద ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో బిహార్ ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. బాధితులకు ఆహారం అందించేందుకు 242 సామూ హిక వం

పసిడి పతకాల ధమాకా!

- హాకీ, క్రికెట్‌లో భారత్ అద్భుత విజయాలు
- అమన్, కుమ్‌కుమ్, ప్రణవికి వ్యక్తిగత స్వర్ణాలు
- శనివారం ఒక్కరోజే 9 పతకాలు
- చివరి రెండు రోజుల్లోనే 11 స్వర్ణాలు
- ఆసియా క్రీడల్లో ఇప్పటివరకు మొత్తం 85 పతకాలతో నాలుగో స్థానం

నాగోయా: ఆసియా క్రీడల్లో భారత్ పతకాల వేటను ఘనంగా కొనసాగించింది. శనివారం ఒక్కరోజే ఐదు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలు కలిపి మొత్తం 9 పతకాలు సాధించింది. దీంతో భారత్ పతకాల సంఖ్య 85కు చేరింది. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలు ఉన్నాయి. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. గత ఆసియా క్రీడల్లో సాధించిన 106 పతకాలతో పోలిస్తే ఈసారి సంఖ్య తగ్గింది. అయితే చివరి రెండు రోజుల్లోనే 11 స్వర్ణాలు సాధించడం విశేషం. ఆదివారం జరిగే ఈక్వెస్ట్రియన్ పోటీల అనంతరం తుది పతకాల పట్టికలో స్వల్ప మార్పులు చోటుచేసుకునే అవకాశముంది.

చరిత్ర సృష్టించిన కుమ్‌కుమ్

ఆర్చరీలో 17ఏళ్ల మహారాష్ట్ర క్రీడాకారిణి కుమ్‌కుమ్ మొహోడ్ చరిత్ర సృష్టించింది. మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంలో స్వర్ణం సాధించిన తొలి భారత మహిళా ఆర్చర్‌గా నిలిచింది. ఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన ఓ యెజిన్‌ను 6–5తో ఓడించింది. అంతకుముందు క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్ కాంగ్ చాయ్‌యంగ్‌ను, సెమీఫైనల్లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత, మాజీ ప్రపంచ నంబర్‌వన్ జింగ్‌యి జూను ఓడించి ఫైనల్‌కు చేరింది. ఈ క్రీడల్లో కుమ్‌కుమ్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది. అలాగే ఒలింపిక్స్‌లో భారత్‌కు వ్యక్తిగత కోటా స్థానాన్ని సంపాదించింది. మొత్తంగా భారత ఆర్చరీ బృందం ఐదు స్వర్ణాలతో సహా తొమ్మిది పతకాలు సాధించింది.

గోల్ఫ్‌లో ప్రణవికి స్వర్ణం

మహిళల వ్యక్తిగత గోల్ఫ్‌లో మైసూరుకు చెందిన 23 ఏళ్ల ప్రణవి ఉర్స్ స్వర్ణం సాధించింది. చివరి రౌండ్‌లో 70 (ఈవెన్ పార్) స్కోరు నమోదు చేసిన ఆమె.. మొత్తం 15 అండర్ 265 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో నిలిచిన క్రీడాకారిణి కంటే ఒక షాట్ ఆధిక్యంతో టైటిల్ కైవసం చేసుకుంది. మూడో హోల్‌లో ట్రిపుల్ బోగీతో మూడు షాట్ల ఆధిక్యాన్ని కోల్పోయిన ప్రణవి.. ఆ తర్వాత మూడు బర్డీలతో పుంజుకుని ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. ప్రణవితో పాటు అదితి అశోక్, దీక్ష డాగర్ రాణించడంతో భారత మహిళల జట్టు రజతం సాధించింది. చైనా స్వర్ణం గెలుచుకుంది.

పాక్‌పై భారత్‌దే పైచేయి

పురుషుల క్రికెట్‌లో భారత్ మరోసారి పాకిస్థాన్‌పై విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలోని భారత జట్టు 19 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి వరుసగా రెండోసారి ఆసియా క్రీడల స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 211 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 28 బంతుల్లో 61 పరుగులతో రాణించగా, తిలక్ వర్మ 22 బంతుల్లో అజేయంగా 51 పరుగులు చేశాడు. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 6 వికెట్లకు 192 పరుగులకే పరిమితమైంది. హసన్ నవాజ్ 51 బంతుల్లో 96 పరుగులతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు.

లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు అర్హత

పురుషుల హాకీలో భారత్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్లో మలేసియాను 5–1తో చిత్తు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేయగా.. జుగ్‌రాజ్ సింగ్, హార్దిక్ సింగ్, శిలానంద్ లక్రా చెరో గోల్ సాధించారు. ఈ విజయంతో భారత్ 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించింది. ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ 12 గోల్స్‌తో అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఒకే ఆసియా క్రీడల్లో పురుషులు, మహిళల హాకీ జట్లు స్వర్ణాలు సాధించడం భారత్‌కు ఇదే తొలిసారి. అంతకుముందు మహిళల జట్టు ఫైనల్లో చైనాను 1–0తో ఓడించి 44 ఏళ్ల తర్వాత ఆసియా క్రీడల స్వర్ణాన్ని సాధించింది.

అమన్‌కు రెజ్లింగ్ స్వర్ణం

పురుషుల 57 కేజీల విభాగంలో అమన్ సెహ్రావత్ స్వర్ణం సాధించాడు. ఫైనల్లో ఉత్తర కొరియాకు చెందిన ప్రపంచ ఛాంపియన్ చోంగ్ సాంగ్ హాన్‌ను 10–7తో ఓడించాడు. గత ఆసియా క్రీడల్లో కాంస్య పతకం సాధించిన అమన్.. ఈసారి స్వర్ణంతో తన ప్రదర్శనను మెరుగుపర్చుకున్నాడు. మహిళల 53 కేజీల విభాగంలో అంతిమ్ పంఘాల్ రజత పతకంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో జపాన్‌కు చెందిన మోమియాకా చేతిలో ఓడింది. మొత్తంగా రెజ్లింగ్‌లో భారత్‌కు రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, రెండు కాంస్యాలు కలిపి ఆరు పతకాలు లభించాయి.

కరచాలనం లేదు.. వివాదమూ లేదు!

భారత్–పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఆసక్తి రేపిన ఆసియా క్రీడల క్రికెట్ ఫైనల్ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా ముగిసింది. అయితే సంప్రదాయంగా జరిగే కరచాలనాలకు మాత్రం ఇరు జట్ల ఆటగాళ్లు దూరంగా ఉన్నారు. భారత్ 19 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను ఓడించి వరుసగా రెండోసారి ఆసియా క్రీడల స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు టాస్ కూడా మైదానం ఓవైపు జరిగింది. మ్యాచ్ ముగిసిన తర్వాత భారత ఆటగాళ్లు తమ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్లగా.. పాక్ ఆటగాళ్లను పలకరించే ప్రయత్నం చేయలేదు. మరోవైపు పాక్ జట్టు డ్రెస్సింగ్ రూమ్ నుంచి బయటకు వచ్చి అంపైర్లతో కరచాలనం చేసి తిరిగి వెళ్లింది. ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య ఎలాంటి పరస్పర చర్య చోటుచేసుకోలేదు. అయితే మైదానంలో మాత్రం మ్యాచ్ సజావుగా సాగింది. ఆటగాళ్ల మధ్య వాగ్వాదాలు, తీవ్ర ఉద్రిక్తతకు దారితీసే ఘటనలు చోటుచేసుకోలేదు. ఇరు జట్ల ఆటపైనే దృష్టి సారించాయి.

ప్రశాంతంగా పతక ప్రదానోత్సవం

పతకాల ప్రదానోత్సవం కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగిసింది. ఆసియా క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ సీనియర్ అధికారి పాకిస్థాన్ ఆటగాళ్లకు రజత పతకాలు అందజేశారు. భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని జట్టుకు ఐసీసీ ఛైర్మన్, మాజీ బీసీసీఐ కార్యదర్శి జై షా స్వర్ణ పతకాలు అందించారు. అనంతరం మూడు పతక విజేత జట్లతో గ్రూప్ ఫొటో తీసే సమయంలో మాత్రం కొంత ఇబ్బందికర పరిస్థితి కనిపించింది. మధ్యలో భారత్ ఉండగా.. ఎడమవైపు పాకిస్థాన్, కుడివైపు కాంస్య విజేత శ్రీలంక నిలవాల్సి ఉంది. అయితే పాక్ ఆటగాళ్లు తమ స్థానంపై స్పష్టత లేక పోడియం నుంచి కిందకు దిగారు. శ్రీలంక ఆటగాళ్లు కూడా వారిని అనుసరించారు. చివరికి ముగ్గురు జట్ల ఆటగాళ్లు భారత బృందం ముందు కలిసి ఫొటోకు నిలబడ్డారు.

మొహ్సిన్ నఖ్వీ గైర్హాజరు

పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ఫైనల్‌కు హాజరు కాలేదు. వ్యక్తిగత కార్యక్రమాల కారణంగా రావడం లేదని ఆయన వెల్లడించారు. ఆయన గైర్హాజరు కూడా ఎలాంటి అసౌకర్యకర పరిస్థితులు తలెత్తకుండా ఉండటానికి దోహదపడిందని భావిస్తున్నారు. ఆసియా కప్ ట్రోఫీల ప్రదానంపై నఖ్వీ, బీసీసీఐ మధ్య ఇప్పటికే వివాదం కొనసాగుతోంది. గతేడాది పురుషుల ఆసియా కప్, ఈ ఏడాది మహిళల ఆసియా కప్‌లో భారత జట్లు నఖ్వీ చేతులమీదుగా ట్రోఫీలు స్వీకరించలేదు. ఈ నేపథ్యంలో ఆసియా క్రీడల ఫైనల్ కూడా ఉద్రిక్తతకు వేదికయ్యే అవకాశం ఉందన్న ఆసక్తి నెలకొంది. అయితే నిర్వాహకుల సమన్వయం, నఖ్వీ గైర్హాజరుతో ఫైనల్ ఎలాంటి వివాదం లేకుండా ముగిసింది. కరచాలనాలు లేకపోవడం ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతను స్పష్టం చేసినప్పటికీ.. మైదానంలో మాత్రం క్రికెట్ పోటీకే ప్రాధాన్యం లభించింది.

హోప్ కెప్టెన్ ఇన్నింగ్స్

చివరి వన్డేలో భారత్‌పై విండీస్ సంచలన విజయం

- 2–1తో సిరీస్ టీమిండియా కైవసం
- రాహుల్ అజేయ సెంచరీ, రోహిత్ హాఫ్ సెంచరీ వృథా

ముల్లన్‌పూర్: కెప్టెన్ షాయ్ హోప్ అజేయ శతకంతో చెల రేగడంతో వెస్టిండీస్ మూడో వన్డేలో భారత్‌పై ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 352 పరుగుల లక్ష్యాన్ని వెస్టిండీస్ 49 వ ఓవర్‌లోనే ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. వన్డేల్లో ఆ జట్టుకు ఇదే అత్యధిక విజయవంతమైన ఛేదన. అయితే తొలి రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన భారత్ 2–1తో సిరీస్‌ను దక్కించుకుంది. 143 బంతుల్లో 162 పరుగులతో అజేయంగా నిలిచిన హోప్.. తన 21వ వన్డే శతకాన్ని నమోదు చేశాడు. భారత్‌లోనే ఆ జట్టుపై అతడికిది నాలుగో వన్డే శతకం. హోప్‌కు అమీర్ జాంగూ (67), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, కీమో పాల్ అండగా నిలిచారు. చివర్లో గుడాకేశ్ మోటీతో కలిసి హోప్ వేగంగా పరుగులు రాబట్టి విండీస్‌కు విజయాన్ని అందించాడు.

రాహుల్ మెరుపు శతకం

అంతకుముందు భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 351 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 87 బంతుల్లో అజేయంగా 129 పరుగులు చేయగా.. రోహిత్ శర్మ 92 పరు గులతో రాణించాడు. చివరి ఓవర్‌లో రాహుల్ 21 పరు గులు రాబట్టి భారత్‌ను 350 పరుగుల మార్క్ దాటిం చాడు. విండీస్ బౌలర్ జేడెన్ సీల్స్ ఒకే ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ (1), విరాట్ కోహ్లీ (0)లను ఔట్ చేయడంతో భారత్ 2 వికెట్లకు 9 పరుగులకే కష్టాల్లో పడింది. రోహిత్–రుతురాజ్ గైక్వాడ్ జోడీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. రోహిత్ 92 పరుగులకు ఔటవ్వగా, గైక్వాడ్ అనంతరం పెవిలి యన్ చేరాడు. ఆ తర్వాత రాహుల్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టి భారత్‌కు భారీ స్కోరు అందించాడు.

బౌండరీలు, సిక్సర్లతో విరుచుకుపడ్డ విండీస్ కెప్టెన్

352 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్ పవర్‌ప్లే లోనే 78 పరుగులు సాధించింది. నామన్ ధీర్, కుల్దీప్ యాదవ్ వికెట్లు తీసినా హోప్ దూకుడును అడ్డుకోలేకపో యారు. భారత బౌలర్లపై చివరి దశలో విరుచుకుపడిన హోప్.. వరుస బౌండరీలు, సిక్సర్లతో మ్యాచ్‌ను విండీస్ వై పు తిప్పాడు. చివరి రెండు ఓవర్లలో ఏడు పరుగులే అవ సరమైన దశలో వరుసగా సిక్సర్, విజయ పరుగులు సాధించి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

క్రిప్టోపై ఆర్బీఐ అప్రమత్తం

- డీఎల్‌టీ, టోకెనైజేషన్ సాంకేతికతలకు ప్రోత్సాహం
- ద్రవ్య సార్వభౌమత్వం, విధానాలు, మూలధన ప్రవాహాలపై ఆందోళనలు

న్యూఢిల్లీ: క్రిప్టో కరెన్సీల విషయంలో భారత్ అప్రమత్తమైన వైఖరిని కొనసాగిస్తోందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. అయితే క్రిప్టో ఆస్తులకు ఆధారమైన డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ (డీఎల్‌టీ), టోకెనైజేషన్ వంటి సాంకేతికతల్లో అవిష్కరణలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. శనివారం కౌటిల్య ఎకనామిక్ కాన్క్లేవ్‌లో ఆయన మాట్లాడారు. క్రిప్టో కరెన్సీల వల్ల ద్రవ్య సార్వభౌమత్వం, ద్రవ్య విధానం, మూలధన ప్రవాహాలపై ప్రభావం పడే అవకాశం ఉందని మల్హోత్రా పేర్కొన్నారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మూలధన ప్రవాహాలపై ఆంక్షలు ఉన్న నేపథ్యంలో క్రిప్టో కరెన్సీలపై ఆందోళనలు ఉన్నాయని వివరించారు. దేశంలో చెల్లింపులు ఇప్పటికే వేగంగా, చౌకగా, సౌకర్యవంతంగా ఉన్నందున క్రిప్టో ద్వారా పరిష్కరించాల్సిన ప్రధాన సమస్య దేశీయ చెల్లింపులు కాదన్నారు.

సరిహద్దు చెల్లింపులే కీలకం

అంతర్జాతీయ సరిహద్దుల మధ్య జరిగే చెల్లింపులే ప్రధాన సవాలని గవర్నర్ తెలిపారు. ఇందుకు సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలు (సీబీడీసీలు) సహా ఇతర పరిష్కారాలను పరిశీలించవచ్చన్నారు. డీఎల్‌టీ, టోకెనైజేషన్ వంటి సాంకేతికతలను ఆర్బీఐతో పాటు పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలోనూ వినియోగిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ వ్యయం పెరగడం, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత పెట్టుబడులు ఊపందుకోవడం వల్ల బాండ్ ఈల్డ్స్, రుణాలపై ఒత్తిడి పెరుగుతోందని మల్హోత్రా చెప్పారు. డిమాండ్–సరఫరా పరిస్థితులే ఈల్డ్స్ కదలికలకు ప్రధాన కారణమన్నారు. ఆర్బీఐ ద్రవ్య విధానం ప్రధానంగా దేశీయ వృద్ధి, ద్రవ్యోల్బణ పరిస్థితులపై దృష్టి సారిస్తుందన్నారు.

డీమ్యాట్ దారిలో కొత్త మదుపరులు

- మొబైల్‌తోనే ఖాతా ప్రారంభం.. కేవైసీ ప్రక్రియ సులభతరం
- ఐపీవోలు, ఈటీఎఫ్‌లతో మార్కెట్‌లోకి వ్యక్తిగత పెట్టుబడిదారులు

న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్న వ్యక్తిగత మదుపరులు డిజిటల్ డీమ్యాట్ ఖాతాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఖాతా ప్రారంభ ప్రక్రియ డిజిటలైజ్ కావడం, మొబైల్ ఫోన్‌తోనే కేవైసీ పూర్తి చేసే అవకాశం ఉండటంతో గతంలో ఉన్న ప్రక్రియాపరమైన ఇబ్బందులు తగ్గుతున్నాయి. గతంలో డీమ్యాట్ ఖాతా కోసం ఫారాలు, పత్రాలు, సంతకాలతో పాటు బ్రోకర్ కార్యాలయాలను ఆశ్రయించాల్సి వచ్చేది. ఇప్పుడు వ్యక్తిగత వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పాన్, ఆధార్ ఆధారిత ధ్రువీకరణ, బ్యాంకు వివరాలు సమర్పించి, పత్రాలను డిజిటల్‌గా అప్‌లోడ్ చేయవచ్చు. అవసరమైతే వీడియో వెరిఫికేషన్ కూడా ఇంటి నుంచే పూర్తిచేయవచ్చు. ఐపీవోల్లో దరఖాస్తు చేసుకోవాలన్న ఆసక్తి చాలామంది కొత్త మదుపరులను డీమ్యాట్ ఖాతాల వైపు తీసుకొస్తోంది. ఎన్ఐపీలు, ఈటీఎఫ్‌లు, షేర్ మార్కెట్, దీర్ఘకాలిక పెట్టుబడులపై కుటుంబాలు, కార్యాలయాలు, ఆన్‌లైన్ వేదికల్లో పెరుగుతున్న చర్చలు కూడా మార్కెట్ పట్ల అవగాహనను విస్తరిస్తున్నాయి. అయితే ఐపీవో అంటేనే లాభదాయక పెట్టుబడి కాదని, దరఖాస్తుకు ముందు కంపెనీ ఆర్థిక వివరాలు, నష్టభయాలు, విలువ తదితర అంశాలను పరిశీలించాల్సి ఉంటుందని కథనం సూచించింది.

చేతిలోనే పోర్ట్‌ఫోలియో

డిజిటల్ డీమ్యాట్ ఖాతాల ద్వారా షేర్లు, ఈటీఎఫ్‌లు, బాండ్లు తదితర సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో నిర్వహించవచ్చు. హోల్డింగ్స్, లావాదేవీలు, స్టేట్‌మెంట్లు ఒకేచోట కనిపించడంతో పెట్టుబడుల పర్యవేక్షణ సులభమవుతోంది. డెబిట్, క్రెడిట్, ఇతర మార్పులకు సంబంధించిన అలర్ట్‌లు కూడా అందుతున్నాయి. డిజిటల్ ఆర్థిక సేవల విస్తరణతో ముంబయి, ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రధాన నగరాలకే పరిమితమైన మార్కెట్ చర్చలు చిన్న నగరాలకూ విస్తరిస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్ల అందుబాటు, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, పెట్టుబడులపై సరళమైన భాషలో లభిస్తున్న సమాచారం ఇందుకు దోహదపడుతున్నాయి.

ఖాతా సులభం.. పెట్టుబడి బాధ్యతే

డీమ్యాట్ ఖాతా తెరవడం సులభమైనప్పటికీ పెట్టుబడి నిర్ణయాల్లో అప్రమత్తత అవసరం. బ్రోకరేజ్, నిర్వహణ రుసుములు, ఇతర చార్జీలు, నామినీ వివరాలు, అలర్ట్ సదుపాయాలను ముందుగానే పరిశీలించాలి. డీమ్యాట్ ఖాతా పెట్టుబడులకు కేవలం ఒక వేదిక మాత్రమే. ఏ సెక్యూరిటీలో పెట్టుబడి పెట్టాలి, ఎంత మొత్తం పెట్టాలి, ఎంతకాలం కొనసాగించాలి అనే నిర్ణయాలను మదుపరులు తమ ఆర్థిక లక్ష్యాలు, నష్టభరించే సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని తీసుకోవాలి.

ఆరు నెలల్లో లక్ష ట్రాక్టర్లు.. సోనాలికా రికార్డు

- ఏప్రిల్–సెప్టెంబర్‌లో 1,00,000 యూనిట్ల విక్రయాలు
- హోషియార్‌పూర్ ప్లాంట్‌లో నెలకు 19వేల ట్రాక్టర్ల ఉత్పత్తి



న్యూఢిల్లీ: సోనాలికా ట్రాక్టర్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు నెలల్లోనే లక్ష ట్రాక్టర్ల విక్రయాల మైలురాయిని అధిగమించింది. ఏప్రిల్–సెప్టెంబర్ 2026 మధ్య మొత్తం 1,00,000కు పైగా ట్రాక్టర్లు విక్రయించినట్లు కంపెనీ వెల్లడించింది. ఎని మిదేళ్ల క్రితం ఏడాదిలో సాధించిన విక్రయ స్థాయిని ఇప్పుడు ఆరు నెలల్లోనే చేరు కోవడం విశేషమని తెలిపింది. రైతుల అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్లలో మార్పులు, ఉత్పత్తి ప్రణాళిక, డీలర్ నెట్‌వర్క్ సమన్వయంతో ఈ విక్రయాలు సాధించినట్లు కంపెనీ పేర్కొంది. పండుగల సీజన్ నేపథ్యంలో డిమాండ్‌ను తీర్చేందుకు పంజాబ్ లోని హోషియార్‌పూర్ తయారీ కేంద్రంలో ఇప్పటివరకు అత్యధికంగా నెలకు 19,000 ట్రాక్టర్ల ఉత్పత్తిని నమోదు చేసినట్లు తెలిపింది.

30వ వార్షికోత్సవ ఏడాదిలో

ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ.. తమ గత రికార్డులను తామే అధిగమించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. 50 వేల వార్షిక విక్రయాల నుంచి లక్ష యూనిట్లకు చేరుకున్న తర్వాత.. అదేస్థాయిని ఆరు నెలల్లో సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నామని తెలిపారు. 1996లో ప్రారంభమైన సోనాలికా ట్రాక్టర్స్ ప్రస్తుతం 150కిపైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. 2026లో సంస్థ 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది.

లైఫ్‌విజన్ థర్డ్‌పార్టీ ఫార్మా తయారీ సేవల విస్తరణ

చండీగఢ్: ఫార్మాస్యూటికల్ ఉత్పత్తుల థర్డ్‌పార్టీ తయారీ సేవలను విస్తరిస్తున్నట్లు చండీగఢ్‌కు చెందిన లైఫ్‌విజన్ హెల్త్‌కేర్ తెలిపింది. సొంతంగా తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయకుండా ఔషధాలను మార్కెట్ చేయాలనుకునే ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, మార్కెటర్లకు ఈ సేవలను అందిస్తున్నట్లు పేర్కొంది. కంపెనీ వివరాల ప్రకారం.. టాబ్లెట్లు, క్యాప్సూల్స్, సిరప్‌లు, సాఫ్ట్‌జెల్స్, పౌడర్లు, ఆయింట్‌మెంట్ల తదితర ఔషధ రూపాలను తయారు చేస్తోంది. యాంటీబయాటిక్స్, కార్డియాక్, డయాబెటిస్, గైనకాలజీ, పీపీఐ–గ్యాస్ట్రో, పీడియాట్రిక్, డెంటల్, న్యూట్రాస్యూటికల్ విభాగాలకు సంబంధించిన ఉత్పత్తులను కూడా తయారు చేస్తున్నట్లు తెలిపింది. థర్డ్‌పార్టీ తయారీ విధానంలో సొంత తయారీ యూనిట్ ఏర్పాటు, నిర్వహణకు అయ్యే వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని కంపెనీ పేర్కొంది. ఉత్పత్తుల ఎంపిక, ఫార్ములేషన్, తయారీ, నాణ్యత నియంత్రణ, ప్యాకేజింగ్, సరఫరా వరకు వివిధ దశల్లో సేవలు అందిస్తున్నట్లు తెలిపింది. హిమాచల్ ప్రదేశ్‌లోని బద్దీలో లైఫ్‌విజన్ హెల్త్‌కేర్ తయారీ యూనిట్ ఉండగా, చండీగఢ్‌లో కార్పొరేట్ కార్యాలయం ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. తమ తయారీ కార్యకలాపాలు ఐఎస్‌ఓ, డబ్ల్యూహెచ్‌ఓ, జీఎంపీ ప్రమాణాలకు అనుగుణంగా కొనసాగుతున్నాయని తెలిపింది. 2010లో ఏర్పాటైన లైఫ్‌విజన్ హెల్త్‌కేర్ వివిధ ఔషధ విభాగాలకు చెందిన ఉత్పత్తుల తయారీ, సరఫరా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఫార్మా బ్రాండ్లను అభివృద్ధి చేసి మార్కెట్ చేయాలనుకునే సంస్థలకు థర్డ్‌పార్టీ తయారీ సేవలను అందిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది.

డీమార్ట్ జోరు.. క్యూ2లో రూ.19,206 కోట్ల ఆదాయం

- 18.4 శాతం వృద్ధి.. 518కు చేరిన స్టోర్ల సంఖ్య

న్యూఢిల్లీ: ప్రముఖ రిటైల్ సంస్థ డీ–మార్ట్ నిర్వహణ సంస్థ అవెన్యూ సూపర్‌మార్ట్స్ రెండో త్రైమాసికంలో (జూలై–సెప్టెంబర్) రూ.19,206.18 కోట్ల స్టాండలోన్ కార్యకలాపాల ఆదాయాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.16,218.79 కోట్లతో పోలిస్తే ఆదాయం 18.4 శాతం పెరిగింది. సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి ఆదాయం రూ. 19,206.18 కోట్లుగా నమోదైనట్లు అవెన్యూ సూపర్‌మార్ట్స్ శనివారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన నియంత్రణ సంస్థల సమాచారంలో వెల్లడించింది. జూన్ త్రైమాసికంలో నమోదైన రూ.18,343.49 కోట్లతో పోలిస్తే త్రైమాసిక ప్రాతిపదికన ఆదాయం 4.7శాతం పెరిగింది. రాధాకిషన్ దమానీ, ఆయన కుటుంబం ప్రమోట్ చేస్తున్న డీ–మార్ట్ స్టోర్ల సంఖ్య సెప్టెంబర్ 30 నాటికి 518కి చేరింది. ఇందులో మహారాష్ట్రలోని నవీ ముంబై, సాన్‌పాడా స్టోర్ కూడా ఉంది.

కథ నచ్చితే ఏలాంటి పాత్రలోనైనా నటిస్తా

విక్టరీ వెంకటేష్, టాలెంటెడ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి జంటగా నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం'. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అక్టోబర్ 9న సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీనిధి శెట్టి తన సినీ ప్రయాణంతో పాటు 'ఆదర్శ కుటుంబం' గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తాను మొదట సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశానని, నటనపై ఉన్న ఆసక్తి, సినిమాలపై ప్రేమతోనే చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టానని తెలిపారు. సినిమా రంగంలోకి వచ్చిన తర్వాత ఎదురయ్యే కష్టాలను ముందుగానే ఊహించి వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధపడే వచ్చానని చెప్పారు. వెంకటేష్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకుంటూ.. ఆయన షూటింగ్ సెట్స్‌లో ఎప్పుడూ సరదాగా ఉంటారని, ప్రతి పని నిర్ణయించిన సమయానికి పూర్తయ్యేలా చూసుకుంటారని తెలిపారు. వెంకటేష్ నుంచి తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, ముఖ్యంగా ఆయన సింగిల్ టేక్‌లోనే ఎలాంటి తప్పులు లేకుండా డైలాగ్‌లు చెప్పడం తనను ఆకట్టుకుందని ప్రశంసించారు. 'ఆదర్శ కుటుంబం' కోసం తానే స్వయంగా డబ్బింగ్ చెప్పుకున్నట్లు శ్రీనిధి వెల్లడించారు. ఇక సినిమాల ఎంపిక విషయంలో వస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. ఈ చిత్రంలో తల్లి పాత్రలో నటించడం తన కెరీర్‌పై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపుతుందని భావించడం లేదని స్పష్టం చేశారు. కథ నచ్చితే భవిష్యత్తులో ఎలాంటి పాత్రలోనైనా నటించేందుకు తాను సిద్ధమేనని తెలిపారు. 'ఆదర్శ కుటుంబం' సినిమా చూసిన తర్వాత తాను తల్లి పాత్రను ఎందుకు ఎంచుకున్నానో ప్రేక్షకులకు స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. భవిష్యత్తులో తాను నటించిన సినిమాలను పదిహేనేళ్ల తర్వాత వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు గర్వపడేలా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటున్నట్లు శ్రీనిధి శెట్టి పేర్కొన్నారు.

'మోగ్లీ'పై వస్తున్న స్పందనలే స్ఫూర్తి

టాలీవుడ్ ప్రతిభావంతుడైన దర్శకుడు సందీప్ రాజ్ తన రెండో చిత్రం 'మోగ్లీ' విడుదలై పది నెలలు పూర్తయిన సందర్భంగా ఆసక్తికరమైన ప్రకటన చేశారు. ఈ సినిమాపై ప్రేక్షకులు ఇప్పటికీ చూపిస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన భవిష్యత్తు ప్రాజెక్టుల కోసం కొత్త రచయితలను వెతుకుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 'మోగ్లీ' విడుదలై సరిగ్గా పది నెలలు పూర్తయిందని, ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి తనకు సందేశాలు వస్తూనే ఉన్నాయని సందీప్ రాజ్ తెలిపారు. 'మోగ్లీ'కి రెండో భాగం వచ్చి ఉంటే బాగుండేదని, ప్రధాన సంఘర్షణ మరోలా ఉండి ఉంటే పాత్రలు వేరే దిశలో ప్రయాణించేవని అభిమానులు పంపుతున్న సందేశాలు ఎంతో అందంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఒకే కథను చూసి ప్రేక్షకులు ఇన్ని రకాలుగా ఆలోచించగలరనే విషయాన్ని ఆ స్పందనలు మరోసారి గుర్తు చేశాయని చెప్పారు. ఇదే సందర్భంగా తన గతాన్ని గుర్తు చేసుకున్న సందీప్ రాజ్.. 2018లో తాను యూట్యూబ్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో ఎవరైనా తమ రచనా బృందంలో చేరమని పిలుస్తారేమోనని ఎంతో ఆశగా ఎదురుచూసేవాడినని తెలిపారు. ఆ సమయంలో మంచి అవకాశం కోసం ఎదురుచూడటం, దాని కోసం పడే కష్టం తనకు తెలుసని పేర్కొంటూ.. ఇప్పుడు అలాంటి అవకాశం కోసం ఎదురుచూస్తున్న వారికి తానే అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. తనలాగే మంచి అవకాశం కోసం ఎదురుచూస్తున్న యువ రచయితల కోసం ప్రస్తుతం అన్వేషిస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే తాను కొత్త కథల కోసం లేదా హీరోల కోసం వెతకడం లేదని, భిన్నమైన ఆలోచనలు, సృజనాత్మకత ఉన్న రచయితలు కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. చాట్‌జీపీటీ సాయంతో రూపొందించిన ఆలోచనలు కాకుండా.. స్వతంత్రంగా ఆలోచించే, సహజమైన చర్చలు చేయగలిగే రచయితలు తనకు అవసరమని పేర్కొన్నారు. తమలో మంచి రచయిత ఉన్నారని భావించే యువ ప్రతిభావంతులు తమ ఆలోచనలను తనకు పంపించాలని సందీప్ రాజ్ పిలుపునిచ్చారు.

ప్రమాదంలో నుష్రత్ భరూచా..

బాలీవుడ్ యువ కథానాయిక నుష్రత్ భరూచా ఇండోనేషియాలోని బాలిలో ప్రమాదానికి గురైనట్లు సమాచారం. ఈ ఘటనలో ఆమె వెన్నెముకకు తీవ్రమైన ఫ్రాక్చర్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బాలి ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. నుష్రత్ ప్రమాదానికి గురైన విషయం బయటకు రావడంతో అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో నటి బృందం స్పందించి కీలక ప్రకటన విడుదల చేసింది. నుష్రత్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు ఆమెను ఎయిర్ అంబులెన్స్ ద్వారా ముంబైకి తరలించనున్నట్లు వెల్లడించింది. ముంబైలో నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో ఆమెకు అవసరమైన శస్త్రచికిత్స నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. వెన్నెముకకు అయిన గాయం తీవ్రతతో పాటు శస్త్రచికిత్స కూడా కీలకం కావడంతో ఆమె పూర్తిగా కోలుకునేందుకు సుదీర్ఘ విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు నుష్రత్ బృందం పేర్కొంది. ఈ కష్ట సమయంలో నటి వ్యక్తిగత గోప్యతను అందరూ గౌరవించాలని ఆమె బృందం విజ్ఞప్తి చేసింది. నుష్రత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్న అభిమానులు, శ్రేయోభిలాషులు, సినీ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపింది. ఆమె ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని నుష్రత్ బృందం పేర్కొంది.

'కామ్రేడ్ కళ్యాణ్' టైటిల్ సాంగ్..
రవితేజ చేతుల మీదుగా

శ్రీవిష్ణు హీరోగా నటిస్తున్న యాక్షన్ కామెడీ చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తుండగా.. ప్రముఖ రచయిత కోన వెంకట్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తాజాగా 'కామ్రేడ్ కళ్యాణ్' టైటిల్ సాంగ్ విడుదల తేదీని ప్రకటించింది. 'కామెడీ కింగ్ కోసం మాస్ మహారాజా రవితేజ' అంటూ రేపు సాయంత్రం 4.44 గంటలకు రవితేజ చేతుల మీదుగా టైటిల్ సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

దర్శకురాలినవ్వడమే నా లక్ష్యం

లోకనాయకుడు కమల్ హాసన్ కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అక్షర హాసన్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'షమితాబ్' చిత్రంతో నటిగా పరిచయమైన ఆమె బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ స్టార్ కిడ్‌గా ఆమెకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఇటీవల 'సిమ్యులాక్రా' చిత్రంతో ప్రేక్షకులను పలకరించిన అక్షర.. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని తన కెరీర్, కుటుంబం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. తన తొలి ఉద్యోగం నటిగా లేదా అసిస్టెంట్ డైరెక్టర్‌గా కాదని, కొరియోగ్రాఫర్‌గా కెరీర్‌ను ప్రారంభించానని చెప్పారు. స్నేహితుల మ్యూజిక్ వీడియోలకు డాన్స్ కంపోజ్ చేసేదానినని, అయితే మొదటి నుంచీ తన అసలు లక్ష్యం దర్శకత్వం వహించడమేనని తెలిపారు. దర్శకురాలిగా మారాలనే ఉద్దేశంతోనే అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశానని, అదే సమయంలో నటనను కనీసం ప్రయత్నించకుండా వదిలేయడం ఎందుకనే ఆలోచనతోనే నటిగా కూడా అడుగుపెట్టానని చెప్పారు. భవిష్యత్తులో కచ్చితంగా దర్శకురాలిగా మారతానని అక్షర హాసన్ స్పష్టం చేశారు. తమ కుటుంబం గురించి మాట్లాడుతూ.. కమల్ హాసన్, సారిక తమను ఎప్పుడూ నటులుగా మారాలని ఒత్తిడి చేయలేదని తెలిపారు. తాము నటీనటుల పిల్లలమని నటన వైపే రావాలని తల్లిదండ్రులు ఎప్పుడూ చెప్పలేదని, నటనపై ఆసక్తి లేకపోతే ఆ రంగంలోకి రావాల్సిన అవసరం లేదని తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకునే స్వేచ్ఛను ఇచ్చారని పేర్కొన్నారు. దీంతో తమపై ఉన్న ఒక పెద్ద భారం తొలగిపోయినట్లు అనిపించిందని చెప్పారు. ఇక సినిమాలు విడుదలైన తర్వాత తమ పనితీరుపై కుటుంబంలో జరిగే చర్చలు, విమర్శల గురించి కూడా అక్షర ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాము ఏదైనా తప్పు చేస్తే కుటుంబ సభ్యులు మొహమాటం లేకుండా ముఖం మీదే విమర్శిస్తారని తెలిపారు. అక్షర హాసన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి.

సినిమా మాత్రమే కాదు.. మనుషులూ ముఖ్యమే

సినిమా కథ, పాత్రలు ఎంత ముఖ్యమో.. ఆ చిత్రంలో కలిసి పనిచేసే వ్యక్తులు కూడా అంతే ముఖ్యమని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ విభిన్నమైన, కొత్తదనం నిండిన కథలను ఎంచుకుంటూ తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న ఆమె.. ఇటీవల 'సర్దార్ 2' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం విజయ్ సేతుపతితో కలిసి 'పాకెట్ నోవెల్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణతో పాటు తన అనుభవాలను మాళవిక సామాజిక మాధ్యమ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. కొన్ని సినిమాలు చిత్రీకరణ సమయంలోనే తమకంటూ ఓ ప్రత్యేకమైన ప్రపంచంగా మారిపోతాయని, 'పాకెట్ నోవెల్' కూడా తనకు అలాంటి అనుభూతినే ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ చిత్రంలో భాగమైనందుకు తాను ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రయాణంలో తాను నేర్చుకున్న ముఖ్యమైన విషయం కేవలం సినిమాలో నటించడం మాత్రమే కాదని, ఎవరితో కలిసి ఆ చిత్రాన్ని చేస్తున్నామన్నది కూడా ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమని చెప్పారు. ఒక సినిమా కోసం ఓ బృందంతో కలిసి నెలల తరబడి ప్రయాణం చేస్తామని, ప్రతిరోజూ ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ ఒకరినొకరు అర్థం చేసుకుంటామని వివరించారు. చిత్రీకరణ సమయంలో ఎదురయ్యే మంచి, చెడు పరిస్థితులను కూడా అందరూ కలిసి పంచుకుంటారని, అలా తెలియకుండానే తమతో పనిచేసే వారు మరో కుటుంబంలా మారిపోతారని మాళవిక తెలిపారు. ఒక సినిమా పూర్తయిన తర్వాత కూడా ఆ ప్రయాణంలో ఏర్పడిన అనుబంధాలు, జ్ఞాపకాలు తమతోనే ఉంటాయని ఆమె పేర్కొన్నారు. 'పాకెట్ నోవెల్' విషయంలోనూ తనకు ఇదే అనుభూతి కలిగిందని చెప్పారు. ముఖ్యంగా అద్భుతమైన నటుడు విజయ్ సేతుపతితో కలిసి నటించడం తనకు ఎంతో గొప్ప అనుభవమని మాళవిక వెల్లడించారు. ఆయనతో కలిసి పనిచేసే అవకాశం తనకు ప్రత్యేకమైన జ్ఞాపకంగా మిగిలిపోతుందని తెలిపారు.

భోగి ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధం

యువ కథానాయకుడు శర్వానంద్ హీరోగా, దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'భోగి'. ఈ సినిమాకు సంబంధించి చిత్ర బృందం తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చింది. 'భోగి' ప్రపంచాన్ని ఆవిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని, అక్టోబర్ 4న భారీ టీజర్ రాబోతుందని ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ టీజర్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఆగస్టు 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ తొలుత నిర్ణయించారు. అయితే వీఎఫ్ఎక్స్ పనులకు అదనపు సమయం అవసరం కావడంతో సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'భోగి' కోసం నిరీక్షణ మరికొంత కాలం కొనసాగుతుందని, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తయ్యేందుకు సమయం పడుతోందని, కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. అయితే ఇప్పటివరకు సినిమా విడుదల తేదీపై ఎలాంటి స్పష్టత రాకపోవడంతో శర్వానంద్ అభిమానుల్లో కొంత నిరుత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా టీజర్ విడుదల తేదీని ప్రకటించడం ద్వారా అభిమానుల్లో మళ్లీ జోష్ నింపే ప్రయత్నం చేశారు మేకర్స్. మరి 'భోగి' ప్రపంచాన్ని పరిచయం చేయనున్న ఈ టీజర్ సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి సందడి సృష్టిస్తుందో చూడాలి.

రిషబ్ శెట్టి కాస్టింగ్ కాల్‌కు భారీ స్పందన

'కాంతార' ఫేమ్ దర్శకుడు, హీరో రిషబ్ శెట్టి కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు చేపట్టిన కాస్టింగ్ ప్రయత్నానికి భారీ స్పందన లభించింది. తన నిర్మాణ సంస్థ 'రిషబ్ శెట్టి ఫిల్మ్స్' నుంచి తెరకెక్కనున్న కొత్త చిత్రం కోసం ఇటీవల కొత్త నటీనటుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఓపెన్ కాస్టింగ్ కాల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ''మా ఉత్సాహభరితమైన కొత్త ప్రాజెక్ట్‌లో భాగమయ్యేందుకు కొత్త ప్రతిభావంతుల కోసం చూస్తున్నాం. రండి.. ఈ ప్రయాణంలో భాగం అవ్వండి'' అంటూ రిషబ్ శెట్టి చేసిన ప్రకటనకు అనూహ్య స్పందన వచ్చింది. దీంతో తాజాగా ఆడిషన్స్‌కు సంబంధించిన వీడియోను ఆయన సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ''నేను నిర్మిస్తున్న ఓ కొత్త ప్రయాణం త్వరలో ప్రారంభం కాబోతోంది. ఆడిషన్స్‌కు హాజరై ఈ ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఇంత పెద్ద సంఖ్యలో వచ్చి మీ ప్రతిభను, ఉత్సాహాన్ని పంచుకున్నందుకు కృతజ్ఞతలు. నేను నిర్వహించిన కాస్టింగ్ కాల్‌కు లభించిన స్పందన, ఉత్సాహం నిజంగా అద్భుతంగా ఉన్నాయి. ఎంతో మంది ప్రతిభావంతులు తమ కలలు, అభిరుచితో ముందుకు రావడం చాలా ప్రత్యేకమైన విషయం. ఆడిషన్స్ మొదటి రౌండ్ పూర్తయింది. ఈ ప్రయాణంపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు'' అంటూ రిషబ్ శెట్టి పేర్కొన్నారు. ఆడిషన్స్‌కు హాజరైన ఔత్సాహిక నటీనటుల దృశ్యాలతో కూడిన వీడియోను ఆయన అభిమానులతో పంచుకున్నారు.

Published And Owned By Adula Thirupathi, And Printed By Bommakanti Vinod Kumar, At Vangs Global Technologies Llp, #1-5-431/20/4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri, Telangana - 500010. And Published From D. No.: 8-3-228/157/A/1a, Rehmath Nagar, Jawahar Nagar, Yousufguda, Hyderabad, Telangana - 500045. **Editor: Adula Thirupathi. PRGI Regd No: TGTEL/26/A6187**, Email: Prajanaava@Gmail.Com. Phone No: 99484 33277.